నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 20, నవంబర్ 2022 16 పేజీలు





2లో...

## దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# నిషేధిత మందులతో.. జాగ్రత్త



వైద్యుల సూచన మేరకే వినియోగం
సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం
హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు
అమ్మో దగ్గు మందుపై జర భద్రం

ప్రభాతవార్తప్రతినిధి, నల్లగొండ: సాధారణంగా చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వ్యాధి సంక్రమించినప్పుడు పరిగెత్తుకుంటూ వైద్యులను ఆశ్రయిస్తుంటారు. నిత్యం బిజీ సందర్భాల్లో వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వైద్యులను సంప్రదించడానికి సమయం దొరకక వేచిచూడాల్సిన పరిస్థితులు చవిచూస్తున్నారు. చిన్నపాటి జబ్బు సోకిన వెంటనే ఆదుర్తగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మెడికల్ దుకాణాలను ఆశ్రయించి ఉపశమనం కోసం మందులను కొనుగోలు చేస్తుంటారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్యం లభించక తెలిసి, తెలియని సందర్భాల్లో గ్రామీణ వైద్యుడే దిక్కు అన్న చందంగా ప్రజలు వారిని ఆశ్రయిస్తుంటారు. వాస్తవంగా వ్యాధి సోకిన వెంటనే వైద్యుడిని సంప్రదించి మందుల చీటి రాసిన తరువాతనే మెడికల్ దుకాణాలలో మందులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వైద్యుల సూచన మేరకే వాడాల్సిన మందులు పిల్లలకు వాడుతున్న సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సి

2లో..

# జోరుగా.. మట్టి దందా!

అధికారుల కనుసన్నల్లో మట్టి తరలింపు
నామ మాత్రపు తనిఖీలు
రెండేళ్లుగా కొనసాగుతున్న అక్రమ వ్యాపారం



ఆత్మకూరు ఎస్, ప్రభాతవార్త: ఆత్మకూరు ఎస్ మండలం ముక్కుడు దేవులపల్లి స్టేజి వద్ద భారీగా చెరువు మట్టి డంపింగ్ చేశారు. ఇటుక బట్టీల కోసం నిర్వాహకులు అధికారుల సహకారంతో చెరువు మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వేసవి కాలంలో చెరువులో నీళ్లు లేని సమయంలో చెరువు మట్టిని తరలించి రైతుల వద్ద భూమిని లీజుకు తీసుకొని అందులో డంపింగ్ చేస్తున్నారు. అవసరం ఉన్నప్పుడు ఆ మట్టిని బట్టి వద్ద తరలించి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఈ మట్టి తరలింపులో సంబంధిత అధికారులకు చేతివాటం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. మట్టి తరలింపు పై స్థానికులు ఎన్నిసార్లు అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో అధికారులు చేతివాటంకుపాల్పడుతున్నారని స్థానికులు ఆరోపించారు.



2లో...

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నల్లగొండ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
మహిళలపై జరుగుతున్న అన్యాయాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ అన్ని రంగాల్లో రాణించినప్పుడే జీవితానికి సార్ధకత అని మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళా సాధికారత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మహిళల పాత్ర ఎనలేనిదన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు దూసుకెళ్తున్న తరుణంలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా



2లో...

## ఫైలేరియాపై.. అవగాహన కల్పించాలి

మోతె పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర ఆరోగ్య బృందం
బోదకాలు వ్యాధిపై వివరాల సేకరణ
ఆరోగ్య సిబ్బందికి కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం సూచన





2లో...

పోడు భూముల హక్కుల వర్తింపు చర్యలు

# వేగవంతం

-రాష్ట్ర వ్యాప్తంగా 9 టీంలు ఏర్పాటు
-రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు గిరిజనులకు పోడు భూముల హక్కుల వర్తింపునకు చర్యలను వేగవంతం చేశామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ వి.సర్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ అవరణంలోని రైతువేదికలో పోడుభూముల

# జోరుగా..మట్టి దందా

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడేళ్ళ గా ఇటుక బట్టి వ్యాపారి పై స్థానిక అఖిల పక్షాల నాయకులు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.గతం లో మట్టి తరలిస్తుండగా స్థానికులు పోలీసులకు ఐ బి అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ముక్కుడుదేవులపల్లి నుండి మట్టి తరలించకుండా రామన్నగూడెం తెట్టెకుంట తండా చెరువుల నుండి మట్టి తరలించేందుకుసూచనలు ఇచ్చినట్టు ఆరోపించారు. దాంతో ఇటుక పట్టి వ్యాపారి రామన్నగూడెం చెరువు,తెట్టేకుంట తండా చెరువు నుండి తరలించి ఏపూరు రోడ్డు పక్కన ఓ రైతు భూమిలో డంపింగ్చేశాడు. ఆ మట్టి ని గత వారం రోజులుగా ముక్కుడు దేవులపల్లి స్టేజి వద్ద గల తన ఇటుక బట్టి వద్దకు టిప్పర్ ల ద్వారా తరలిస్తున్నారు. ఈ విషయం వారం రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల అనుమానాలు బలపడుతున్నాయి. శనివారం ఇటుక బట్టి వద్ద చెరువు మట్టిడంపింగ్ ను పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ రామారావు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెనుతిరగడం తో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటుక బట్టి కారణం గా పరిసర పంట పొలాల్లో బూడిద చేరడం తో పంట పొలాలుపాడవుతున్నాయనిరైతులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి చర్యలు తీసుకొని మట్టి తరలించకుండాచర్యలు తీసుకొని బట్టిని తొలగించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు..ఐబీ ఏఈ రామారావు వివరణ. స్థానిక ఫిర్యాదు మేరకు మట్టి తరలింపు పై ముక్కలు తీపి పెళ్లి వద్ద పరిశీలించాను. రైతుల వద్ద చెరువుమట్టి ని కొనుగోలు చేసినట్టు ఇటువంటి వ్యాపారి తెలిపారని వివరణ ఇచ్చారు. ఉన్నతాధికారులు సమాచారం అయినట్టు తెలిపారు.

# పోడు భూముల హక్కుల వర్తింపు చర్యలకు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి..)

సర్వే, ఇతర అంశాలపై అడిషనల్ కలెక్టర్ భాస్కర్రావు, ఆర్డీఓ బి.చెన్నయ్య, డిటి డబ్ల్యూఓ రాజ్కుమార్తో కలిసి సుమారు రెండుగంటల పాటు సమీక్షా చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోడు భూముల హక్కుల వర్తింపుకు ప్రభుత్వం రూపొందించిన గైడ్లైన్స్ ప్రకారం ముందుకు వెళ్తున్నామన్నారు. పోడు భూముల సర్వేకు పంచాయతీరాజ్, ఫారెస్ట్, రెవిన్యూ అధికారులను కలిపి టీములుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 90 టీములు వచ్చిన దరఖాస్తులు అధారంగా పరిస్థితిని అధ్యయనం చేస్తున్నామన్నారు. ఇన్టైంలో సర్వే పూర్తికి చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ఎఫ్డిఓ సర్వేష్, తహాశీల్దార్లు అనిల్, ప్రమీల, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, అలివేలుమంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మందులు తస్మాత్ జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటుంది. వైద్య నిపుణులు హెచ్చరిసున్న నివేదికలను బట్టి చూస్తే దగ్గు మందు విషయంలో పిల్లల పట్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. నిషేదత మందులు తస్మాత్ జాగ్రత్త అంటూ వైద్య నిపుణులు తెలుపుతున్నారు. 1980లో నిషేదించిన మందులను పరిశీలిస్తే పిల్లలకు జలుబు, దగ్గులకు సంబంధించిన సిరఫ్ల విషయాల్లో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. చిన్న పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదిస్తారు. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ను భద్రంగా పెట్టుకుంటారు. ఆరు నెలలు తరువాత లేక కొన్ని రోజుల తరువాత పిల్లలకు జలుబు, దగ్గ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సందర్భాల్లో గుర్తుకు వస్తాయి. గతంలో వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సిరఫ్లను వాడటం చాలా మంది తల్లిదండ్రులు పాటిస్తుంటారు. ఈ విషయాల్లో మరి కొందరు ఏకంగా సొంత నిర్ణయాలు తీసుకునే సందర్భాల్లో మెడికల్ దుకాణాల వారి సూచన మేరకు పిల్లలకు వాడుతున్న సిరఫ్లు చాలా ప్రమాదకరం అని తెలుసుకోకపోవడం అమాయకత్వానికి నిదర్శనం. చిన్న పిల్లల వైద్య నిపుణులు పిల్లల ఆరోగ్య విషయాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను చెబుతున్నారు. తాజాగా ఆఫ్రికాలోని గాంబియా దేశంలో దగ్గు సిరఫ్తో 66 మంది చిన్నారులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్యులు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వివిధ రకాల హెచ్చరికలు, సూచనలు చేస్తున్నారు. ఏడాది లోపు పిల్లలకు కోల్డ్కఫ్ సిరఫ్ను అసలే వాడకూడదని, దీని స్థానంలో నాసోక్లియర్ సెలెన్ నాజిల్ డ్రాప్స్ వంటివి వాడాల్సి ఉంటుంది. ఇదే సందర్భంలో పెద్దలు వాడే కాఫ్ సిరప్స్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో వినియోగించకూడదు. వాస్తవంగా పిల్లలలో దగ్గు సోకినప్పుడు మూడు నాలుగు రోజులు పెరిగి క్రమంగా తగ్గుతుంది. ప్రధానంగా నీరు ఎక్కువగా తాగిస్తే దగ్గు తగ్గడంతో పాటు దమ్ము, దగ్గు వంటివి రిలేటెడ్గా బ్రాంకోడేట్లెస్లు మాత్రమే వినియోగించాల్సి ఉంది. సాధారణంగా ఈ విషయంలో చిన్న పిల్లల వైద్యులకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికి పిల్లల బరువు ఆధారంగా సిరఫ్ల మోతాదును ఉపయోగిస్తారు. కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు ఎక్కువగా దగ్గుతున్న క్రమంలో అధిక డోస్ ఇవ్వటం వల్ల సమస్యలు సైతం ఎదురవుతాయి. ఈ క్రమంలో యాంటీ బయాటిక్స్ అధికంగా వాడటం కూడా అంత మంచిది కాదు. క్రోసిన్ సిరఫ్ కూడా వైద్యులు సూచించిన మోతాదు ప్రకారమే వాడాల్సి ఉంది. కొన్ని సందర్భాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం, ఆహార పదార్థాలకు, నీటికి సిరఫ్లకు ఎలాంటి సంబంధం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. 1980లోనే డైఇథైలిన్ రైగ్లైకోల్, ఇథైలిన్ రైగ్లైకోల్ కాంబినేషన్లో తయారుచేసే సిరఫ్లను నిషేదించారు. అప్పట్లో ఈ కాంబినేషన్తో తయారైన సిరఫ్లతో కోల్కతాలో మరణాలు సైతం సంభవించాయి. అప్పటి నుంచి దేశంలో ఆ కాంభినేషన్తో తయారయ్యే సిరఫ్లను నిషేదించిన అనంతరం ఆఫ్రికాలో వాడిన సిరఫ్లు ప్రస్తుతం దేశంలో ఎక్కడా వినియోగించనందున ఎలాంటి భయాందోళనలు చెందవద్దని ఫీడియాట్రిక్, నిలోఫర్ దవాఖాన ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే 6 ఏండ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు సందర్భంలో సిరఫ్లను ఎట్టి పరిస్థితులలో ఎక్కువగా వాడరాదు. ఏడాది లోపు శిశువులకు కాఫ్ కోల్డ్ సిరఫ్లను అసలే వినియోగించకూడదు. ఒకవేళ దగ్గు తగ్గకుండా ఉంటే డాక్టర్ సూచన మేరకు నాసోక్లియర్ సెలన్ నాజల్ చుక్కల మందునే వాడాలి తప్ప నిర్ణీత సమయంలోనే సరైన కొలతలు మోతాదులో బరువు ఆధారంగా వాడాల్సి ఉంటుంది. దగ్గు తీవ్రంగా ఉన్న సందర్భాల్లో తరచు నీరు తాగించడం, పిల్లలకు యాంటి బయోటిక్స్ ఇవ్వకుండా ఉంటే మంచి ది. ఏది ఏమైనా నిరక్షరాస్యులైనా, అక్షరాస్యులైనా పిల్లల ఆరోగ్య విషయాల్లో వైద్యుడి సలహాలు, సంప్రదింపులు, సూచనల మేరకే మందులను వినియోగిస్తే వ్యాధుల బారి నుండి కాపాడుకోవటానికి ప్రాణాపాయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి..)

తగ్గిపోవడం భాదాకరమన్నారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని మేధావులంతా గ్రంథాలయాల్లో విజ్ఞానం పొందిన వారేనని, వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. తెలంగాణ గ్రంథాలయాలు సర్వతోముఖాభివృద్ధి జరగడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఐబిసి ఛానెల్ ఎండి ఏచూరి శైలజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించనప్పుడే సార్థకతని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ మాట్లాడుతూ మహిళల కోసం గ్రంథాలయంలో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో సంయుక్త కార్యదర్శి రమ్యసుధ, సోమేశ్వరి, ప్రథమశ్రేణి గ్రంధ పాలకులు ఉమారాణి, ఉపాధ్యాయురాలు పద్మకుమారి, నిర్మలాదేవి, వీరమణి, వివిధ పాఠశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నటశేఖర ఘట్టమనేని కృష్ణకు ఘన నివాలి

**హసన్పర్తి నవంబర్19 ప్రభాతవార్త:**



నగరంలోని 55వ డివిజన్లోని బీమారం సెంటర్లో ఎస్టిసెల్ దేవర సమ్మయ్య ఆద్వర్యంలో దివంగ సినమా సూపర్ స్టార్ నటశేఖర ఘట్టమనేని కృష్ణకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా దేవర సమ్మయ్య మాట్లాడుతూ కృష్ణ మరణం సినిమా రంగానికి తీరని లోటని, ఆయన అభిమాణులు శోకసంద్రంలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల రజిత వెంకటేశ్వర్లు, సంగాల విక్టరీ బాబు, చంతల లక్ష్మణ్, అటికం రవిందర్, గుంజే సాయికుమార్, బూర శ్రీధర్, గుంజే సర్వేష్, ఉప్పు ప్రభాకర్, సంగాల కోటేశ్వర్, సంగాల డెవిడ్, సంగాల చిన్నాన్న, సంగాల రమేష్, సంగాల పండ్ల సుదర్శన్, రామకృష్ణ, ముసుకు సదానందం, కృష్ణశేఖర్, బిక్షపతి, తవితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

**భువనగిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త :**

దివ్యాంగుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా దివ్యాంగుల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో దివ్యాంగుల సమస్యలు తీర్చడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని జిల్లాలో సదరం స్లాట్ సమస్యలను అదిగమించడానికి జిల్లా మొత్తంగా డిసెంబర్ 1వ తేదిన సదరం లేనివారందరికీ ప్రత్యేకంగా క్యాంపు నిర్వహించబడుతుందని డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాదాన్యతనిస్తామని, అలాగే జిల్లాలో ఓటు హక్కులేని దివ్యాంగులను గుర్తించి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్వయంగా ఉపాధికి ముందుకు వచ్చే దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. బస్పాస్ రాయితీ కోసం ప్రత్యేకంగా ఆర్టిసి లేఖ రాయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో దివా ్యంగుల కోసం ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు చెందిన దివ్యాంగుల సమస్యలు తెలపడానికి 18005728980 టోల్ ఫ్రి నెంబర్ ద్వారా సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, చౌటుప్పల్ ఆర్డిఓ కెవి.ఉపెందర్రెడ్డి, ఏసిపి వెంకట్రెడ్డి, జెడ్పి సిఈఓ కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఉపెందర్రెడ్డి, సంక్షేమ అదికారి కృష్ణవేణి, నర్సింహ, సాహితి, జయ్పాల్రెడ్డి, రామకృష్ణ, వినోద్, రమేష్బాబు, జోసెఫ్, తిరుపతిరెడ్డి, పి.మదుసూదర్రెడ్డి, దేవి, శివకుమార్, నర్సింహులు, చక్రదర్రెడ్డి, ప్రకాష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్

**యాదగిరిగుట్ట, నవంబర్ 19 ప్రభాతవార్త**

స్వచ్ఛ కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి కోరారు. శనివారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో వరల్డ్ టాయ్లెట్ డే సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.స్వచ్ఛతా రన్ లో ప్రజాపతినిథులు, గ్రామస్థులు, విద్యార్థులు, అంగన్వాడీ, ఆశా సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాలలో ప్రతి ఇంటిలో వంద శాతం మరుగుదిడ్లు వున్నాయని, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడైతే సెప్టిక్ ట్యాంక్ ఉందో దానికి అనుసంధానంగా ఇంకుడు గుంత కట్టుకోవాలని, తద్వారా అది ఎరువుగా మారి వాతావరణం కలుషితంగా కాకుండా ఉంటుందని, ఆరోగ్యపరంగా కూడా ఇది మంచి పద్దతి అని, టాయ్లెట్ లో సింగిల్ బిట్ వున్నదానిని డబుల్ బిట్ గా మార్చుకోవాలని, ఆర్థికంగా స్వంతంగా భరించలేని వారికి గ్రామ పంచాయితీ నుండి సహాయం అందుతుందని, కట్టుకునే స్తోమత ఉన్న వారికి ఉపాధి హామీ సిబ్బంది ద్వారా మార్కింగ్ సహాయం అందుతుందని తెలిపారు. అన్ని గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్స్, ట్రాక్టర్స్ ఉన్నందున పారిశుద్య చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా ఎలాంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. గ్రామాలలో పారిశుద్య కార్యక్రమాలను ఇంకా మెరుగుపరుచుకునేందుకు అందరూ భాగస్వామ్యులై స్వచ్ఛతా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో జడ్.పి.టి.సి. టి.అనూరాధ, ఎంపిపి శ్రీశైలం, ఎంపిడిఓ ప్రభాకర్రెడ్డి, ఎంపిఓ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ కె.కవిత, ఎంపిటిసి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియాపై అవగాహన కల్పించాలి

**మోతె, నవంబర్ 19, ప్రభాతవార్త:**

ఫైలేరియా పై వైద్యులు అవగాహన కల్పించాలని కేంద్ర ఆరోగ్య బృందం స్యలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు సిరికొండ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మరియు రావిపహాడ్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను కేంద్ర వైద్య ఆరోగ్య బృందం సభ్యులు శనివారం సందర్శించారు. సూర్యాపేట జిల్లాలోని అత్యధిక ఫైలేరియా వ్యాధిగ్రస్తులు 558 మందికి పైగా మోతె పిహెచ్ సి పరిధిలో ఉండటంతో కేంద్ర వైద్య బృందం సందర్శించి ఫైలేరియా నివారణకు తీసుకుంటున్న చర్యలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు రోజువారిగా ట్రీట్మెంట్ ఏ విధంగా చేయాలో వైద్య సిబ్బందికి, ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ నీరజా డిగ్రా, డాక్టర్ అతుల్ మితన్, డాక్టర్ దత్త, డాక్టర్ సత్యేంద్ర పాండే, డాక్టర్ స్నేహలత, డాక్టర్ విజయ్, జోనల్ ఫైలేరియా అధికారి స్వర్ణలత,డిప్యూటీ డిఎంహెచ్వో హర్షవర్ధన్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ నాజియా, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సయ్య, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,ఎంపీపీ ఆశా, జడ్పిటిసి పుల్లారావు, మండల వైద్య అధికారి డాక్టర్ శివప్రసాద్, పిహెచ్ఎన్ సీత, సూపర్వైజర్ కమలమ్మ, సీనియర్ అసిస్టెంట్ శివ, హెల్త్ అసిస్టెంట్ సైదులు, విష్ణు, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణమే లక్ష్యం

**ఐసిఈయూ సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు**




*నల్లగొండ కలెక్టరేట్,నవంబర్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణే లక్ష్యంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఎంప్లాయిస్ యూనియన్ పనిచేస్తుందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఈయూ) సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.ఎస్.రఘు పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండరోడ్డులో గల ఎల్ఐసి బ్రాంచ్ 2 యందు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఈయూ) నల్లగొండ 1,2 ఉమ్మడి వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా డి.ఎస్.రఘు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లను సంతృప్తి పర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఎల్ఐసిలో ఐపిఓను తీసుకువచ్చి పాలసీదారులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కేంద్రంలోని ప్రభుత్వాలు 1994 నుంచి ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని, అన్ని ప్రయత్నాలను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరోచితంగా పోరాటాలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ ఎల్ఐసి పై ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐఆర్డిఎఐ తాజాగా ప్రతిపాదిస్తున్న చర్యలైన ఏజెంట్ల కమీషన్ విధానాన్ని మార్చాలని, ఒక సంస్థ నుంచి ఇంకో సంస్థకు ఏజెంట్లు మారిపోయే వీలు కల్పించడం, బీమా వ్యాపారానికి, సర్వీసింగ్కు, క్లెయిమ్స్ చెల్లించడానికి ఉమ్మడి వేదిక ఏర్పర్చడం, పాలసీలను దీమాట్ లోకి మార్చాలని చెప్పడం వంటి చర్యలు బీమా పరిశ్రమను అభివృద్ధి బాటలో గాక, వెనుకబాటు పట్టిస్తాయని, దీనిని ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులంతా ఐక్యంగా తిప్పికొట్టాలని రఘు పిలుపునిచ్చారు.

గతంలో మాదిరిగానే ఉద్యోగులంతా మరింత రెట్టింపు ఉత్సాహంతో నూతన వ్యాపార అభివృద్ధికి, పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించేందుకు పునరంకితం కావాలన్నారు. పరిపాలన సంబంధిత అంశాల్లో కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్న సంకేతాలు యాజమాన్యం ఇస్తుందని, సంస్థ అభివృద్ధికి తీసుకునే ప్రతి చర్యను తాము బలపర్చుతామని, అదే సందర్భంగా తమ హక్కులను కాపాడుకోవడంలో రాజీపడేది లేదని కామ్రేడ్ రఘు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎన్.శ్రీనివాసులు, డివిజన్ జాయింట్ సెక్రటరీ గుణ శేఖర్, నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ పి.బాలస్వామి, మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ సామ్యేల్, బ్రాంచ్ 1,2కార్యదర్శులు వి.గోపాలకృష్ణ, యరుకల యాదయ్య, పోలే లింగయ్య, వి.కృష్ణయ్య, జిల్లాలోని వివిధ బ్రాంచీల నుంచి విచ్చేసిన సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బ్రాంచ్ 1,2 యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీలో చేపట్టిన వైకుంఠదామం, డంపింగ్ యార్డు, పార్కు, నర్సరీ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చిట్యాల మున్సిపాలిటీలో శనివారం ఆమె నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సులబ్ కాంప్లెక్స్ వద్ద ఆమె మొక్కలకు నీరు పోసి టాయిలెట్ నిర్వాహకులను సన్మానించారు. అనంతరం ఆమె మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో పాల్గొని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి, మేనేజర్ ఫాతిమా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలు ప్రారంభం

*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు కూరెళ్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, దాసరి నర్సింహ, జిట్ట సైదులు, వరకాంతం శ్రీనివాస్ తదితరుల ఆర్థిక సాయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇట్టి సిసి కెమెరాలను శనివారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు తాము విద్యనభ్యసించిన పాఠశాలను మరువ కుండా ఒక మంచి కార్యక్రమం చేపట్టారని అభినందించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రాధిక, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, సిల్వేరు శేఖర్, దాసరి నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*కేతేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*



ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు నల్లగొండలో జరుగుతున్నటువంటి తెలంగాణ రాష్ట్ర రెండవ రైతు సంఘం మహాసభలను రాజకీయాలకతీతంగా రైతులందరు పాల్గొని విజయవతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభల పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించాలన్నారు. ఆహార, పాల ఉత్పత్తులపై ఐదు శాతం జీఎస్టీని రద్దు చేయాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు, పురుగు మందుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్నవెంకులు, సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, నాయకులు కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, చౌగోని నాగయ్య, ఆదిమళ్ల నాగయ్య, సాదే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో ర్యాలీ,ప్రతిజ్ఞ

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*



ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని రాజీవ్‌చౌక్ వద్ద శనివారం జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛత రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణ స్వచ్ఛత కోసం పరుగు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసి ఎటి.రాధికాకృష్ణ, ఎంపిడిఓ డానియేల్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, హైస్కూల్ హెచ్ఎం పెంటావతి, ఎం.ఏ.ఖలీమ్, జయవర్ధన్, ఎదుర్ల విజయ్‌కుమార్, గుర్రం సురేష్ పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రంలోని ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటి మీద టిఆర్ఎస్ దాడికి నిరసనగా బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను ఆధ్వర్యంలో శనివారం సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామీణ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకన్న, ఉపాధ్యక్షుడు పాల రవివర్మ, కొండ నరేష్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జిట్ట కృష్ణ, దళిత మోర్చా నియోజకవర్గ కన్వీనర్ కొరబోయిన లింగస్వామి, పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సలీం, గ్రామీణ దళిత మోర్చా అధ్యక్షుడు శ్రీను, సీనియర్ నాయకులు పాపని వాసుదేవ్, చికిలంమెట్ల అశోక్, పొలిమెర నర్సింహ, పున్న విష్ణు, అభినవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాయావతిపై గరికపాటి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*

బిఎస్పీ అధినేత్రి కుమారి మాయావతిపై గరికపాటి నర్సింహారావు చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఎస్పీ మండల అధ్యక్షురాలు చుక్క పూజిత ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. బిఎస్పీ అధినేత్రి మాయావతితో పాటు మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గరికపాటి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుక్క లోకేష్, వినయ్, మల్లేష్, నవీన్, శేఖర్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. పనుల విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని, నాణ్యతగా పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు జిట్టా చంద్రకాంత్, చిత్రగట్టి ప్రవీణ్, వనపర్తి శేఖర్, పోకల రమేష్, జిట్ట శేఖర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పరామర్శ



*చిట్యాల, నవంబర్ 19 ప్రభాతవార్త*

చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మగూడెంకు చెందిన పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి తల్లి పిన్నింటి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహంపై పూలమాల వేసి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జగిని భిక్షంరెడ్డి, జిట్ట చంద్రకాంత్, జయారపు శివ, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరఘాట్లను నిర్మించాలని వినతి



**ఆలేరు టౌన్, ప్రభాతవార్త:**

ప్రభాతవార్త ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం ప్రాంగణంలో ఎదురుగా పెద్దవాగులో పుష్కర గాట్లను నిర్మించాలని శనివారం న జరిగే ప్రజా దర్బార్ లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీ కనకదుర్గ దేవాలయం ప్రాంగణంలో. ఎదురుగా ఉన్నటువంటి పెద్ద వాగులో గత 20 సంవత్సరాల నుండి ఎన్నడూ పారని విధంగా ఉండేది. ఇప్పుడు మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా. చెరువులు నిండడంతో అలుగు. పొయ్యడం వలన. మన పెద్ద వాగులోకి నీరు పుష్కలంగా. నీరు పాలుతుండడంతో భక్తులకు స్నానాలు చేసే విధంగా గట్ల ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బేతి రాములు, రాయపూరం నర్సింహులు, ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మాజీ పట్టణ అధ్యక్షులు మోరిగాడి వెంకటేష్,పత్తి వెంకటేష్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

## చేపపిల్లలను సద్వినియోగం చేసుకోవాలి




**పెన్‌పహాడ్ నవంబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా ఉచితంగా అందించే చేపపిల్లలను మత్యకారులు సద్వినియోగం చేసుకోవాలని మత్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ అధికారి సుమలత కోరారు శనివారం మండల పరిధిలోని అనాజీపురం,అనంతారం,నాగులపాటి అన్నారం గ్రామాల్లోని చెరువులు కుంటలకు సుమారు 6 లక్షల 66వేల చేపపిల్లలను పంపిణీ చేసి మాట్లాడారు ప్రభుత్వం మత్యకారుల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు ఈకార్యక్రమంలో సర్పంచ్ చెన్నూ శ్రీనివాసరెడ్డి,మాత్య సొసైటీ అధ్యక్షుడు సైదులు,బంటు నాగయ్య,దాసరి మట్టయ్య,అధికారులు మల్లికార్జున్,సతీష్,రోజా మత్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి పడాల ఆర్థిక సాయం

**ఆలేరు టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రం లో 4 వార్డు కాటమయ్య నగర్ కి చెందిన బేతి సత్యనారాయణ, ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మరమగ్గానికి సంబంధించిన పరికరాలతో పాటు చేనేత ముడి సరుకులు, నూలు దారం, కండెల మిషన్, తయారైన 500 మీటర్ల మేర బట్ట పూర్తిగా ధ్వంసం అయిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ ను గారి కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయలు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, కౌన్సిలర్ సంగు భూపతి, సముద్రాల కల్పన ఉపాధ్యక్షులు ఎలగందుల రమేష్, కళ్లెం రాజు కార్యదర్శి అయిలీ సందీప్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు



పస్తం ఆంజనేయులు సీనియర్ నాయకులు మల్రెడ్డి నరసింహారెడ్డి, పంపరి లక్ష్మీనారాయణ, బందెల సుభాష్ బీజేవైఎం నాయకులు కటకం వెంకటేష్, మహిళా నాయకురాలు వనజ మరియు కాలనీ వాసులు చిట్టిమిల్ల వెంకటేష్, మార్గం శ్రీనివాస్, దుడుక గణేష్, మార్గం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిపై మున్సిపల్ చైర్మన్ దృష్టి సారించాలి



**సూర్యాపేట, నవంబర్ 19, ప్రభాతవార్త**

మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కేవలం 9 వ వార్డుపై మున్సిపల్ చైర్మన్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని సూర్యాపేట 37 వ వార్డు కౌన్సిలర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరు శైలేందర్ గౌడ్ అన్నారు శనివారం పట్టణంలోని 44వ వార్డులో అవార్డు కౌన్సిలర్ కక్కిరేని శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వార్డు అభివృద్ధి పై వార్డులో పలు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా వార్డులోని హైవే సర్వీస్ పక్కన మురికి కాలువ పరిశీలించారు ఈ సందర్భంగా బైరు శైలేందర్ గౌడ్ మాట్లాడుతూ మురికి కాలువ అభివృద్ధి పనులకు శిలాఫలకం వేసి ఆరు నెలలు గడిచిన ఇంతవరకు పని మొదలు కాలేదని ఆయన అన్నారు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్ని ప్రాంతాలకు చైర్మన్గా ఉండాలని కానీ చైర్పర్సన్ మాత్రం తన ఒక్క వార్డులోనే ఎక్కువ మొత్తంలో డబ్బులు వెచ్చిస్తానడటం మంచి పద్ధతి కాదన్నారు ఆ వార్డులో అభివృద్ధి జరిగితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కేవలం 9 వ వార్డుకి అధిక మొత్తంలో నిధులు వెచ్చిస్తానని చెప్పడమే తమకు అభ్యంతరకరమని ఆయన అన్నారు అభివృద్ధికి తాము అడ్డంకి కాదని చైర్పర్సన్ కు సూర్యాపేట మొత్తం రెండు కళ్ళు అని ఆ విషయం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు ఇప్పటికైనా 44 వ వార్డులో నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండపల్లి సాగర్ రెడ్డి చంచల శ్రీనివాస్ కుందమల్ల శేఖర్ ఆలేటి మాణిక్యం రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త:**

ప్రభాతవార్త ఆలేరు పట్టణ కేంద్రం లో భారత మాజీ ప్రధాని భారత రత్న మహిళా ఉక్కు మనిషి శ్రీమతి ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు పట్టణ అధ్యక్షులు ఎం ఏజాజ్ అధ్యర్యంలో శనివారం స్థానిక ఇందిరా భవనం లో ఘనం గా నిర్యహించారు. ఈ కార్యక్రమం లో ,మొదటి వార్డు కౌన్సిలర్ చింతలపని సునిత శ్రీనివాస్ రెడ్డి,ఎస్ సి సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి,మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యంఎస్.విజయ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల.సత్యం,ఓబీసీ ఆలేరు పట్టణ అధ్యక్షులు పోరెళ్ళ.సతీష్,జిల్లా కార్యదర్శి వల్లపు.ఉప్పలయ్య,ఆలేరు పట్టణ కార్యదర్శి మల్లెల.శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు ద్వారపు.శంకర్, ఆలేరు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జూకంటి.సంపత్,ఆలేరు మండల



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల.లోకేష్, సుంకరి.విక్రమ్,ఆలేరు పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసుల.భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీస.కిరణ్, పాల్గొన్నారు.

## బోధకాలు వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ : కలెక్టర్

**యాదగిరిగుట్ట ,నవంబర్ 19, ప్రభాతవార్త:**

జిల్లాలో ఉన్న 2010 మంది బోదకాలు వ్యాధిగస్తులకు మార్బిడిటీ మేనేజిమెంట్ కిట్స్ పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు పమేలా సత్పతి తెలిపారు.శనివారం యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 మంది బోదకాలు వ్యాధిగస్తులకు జిల్లా కలెక్టర్ మార్బిడిటీ మేనేజిమెంట్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటి వద్దనే చికిత్స చేసుకునే విధంగా ఉపశమన పద్దతిగా ప్రభుత్వం అందచేస్తున్న ఈ కిట్స్ లో ప్లాస్టిక్ టబ్, ప్లాస్టిక్ మగ్, రెండు యాంటీ ఫంగల్ ఆయింట్మెంట్లు, డెట్టాల్ సోప్, టర్కీ టవల్ ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 2010 మంది బోదకాలు వ్యాధిగస్తులకు ఈరోజు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మార్బిడిటీ మేనేజిమెంట్ కిట్స్ అందచేయడం జరుగుతున్నదని, ఇంటి వద్దనే జాగ్రత్తగా చికిత్స చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వినోద్, పాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, ఎ.ఎం.ఓ. మధు, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లికార్జున్, ఆశా, ఎఎన్ఎం, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

**తుంగతుర్తి నవంబర్ 19 ప్రభాతవార్త:**



మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ప్రయత్నం చేయాలని ఎంపీపీ గుండెగాని కవిత రాములు గౌడ్ అన్నార ుశనివారం మండల పరిషత్ కార్యాలయంలో 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పోరేషన్ నిధుల ద్వారా మంజూరు అయిన రెండు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. మండలంలోని గొట్టిపర్తి, బండరామారం గ్రామాలకు చెందిన చింతకుంట్ల లలిత, ఆకారపు శైలజ అనే మహిళలకు ఎస్సీ కార్పోరేషన్ నిధుల ద్వారా మంజూరైన కుట్టు మిషన్ లను పంపీణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకొని మహిళల అబ్యున్నతికి పాటు పడాలి అని అన్నారు. పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీం సింగ్, మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతన్న, గుండగాని రాములుగౌడ్ రమేష్ గౌడ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**పెన్‌పహాడ్ నవంబర్ 19 ప్రభాతవార్త:**

సిఐటియు జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు. శనివారం వివిధ గ్రామాలలోని వివిధ రంగాల కార్మికులకు కరపత్రాలు పంచి మహాసభలకు ఆహ్వానించారు. 22, 23వ తేదీలలో కోదాడ పట్టణంలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను భవన నిర్మాణ, హమాలీ, మధ్యాహ్నా భోజన, గ్రామపంచా యతీ, వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభలో వివిధ రంగాల ఉద్యోగులు కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి వాటిపై పోరాటాలకు సిద్దమవుదామన్నారు. ఈ కార్యక్రమానికి ఒగ్గు శ్రీను, రామనరసయ్య, నాగయ్య, రాములు, బక్కయ్య, ఉపేందర్ పాల్గొన్నారు

## జిఎంపిఎస్ మండల కమిటి ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా మట్టపల్లి హనుమయ్య

**పెన్ పహాడ్ నవంబర్ 19 ప్రభాతవార్త:**

రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందార్ల సంఘంజిఎంపిఎస్ మండల కమిటిని శుక్రవారం ఆ సంఘ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన మొదటి మండల మహాసభలో 15 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి తెలిపారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన మట్టపల్లి హనుమయ్యను, ప్రధాన కార్యదర్శిగా లింగాల గ్రామానికి చెందిన కొమ్మనబోయిన నాగరాజును ఎన్నుకున్నట్లు, ఉపాధ్యక్షులుగా గొర్ల అంజయ్య లొడంగి సంజీవరావు, మున్న శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగదు బదిలీ సాధన కోసం, గొల్లకురుమల హక్కుల కోసం అనునిత్యం కులస్తుల ఐక్యం చేస్తూ భవిష్యత్ కార్యాచరణ రూపొద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తామని అన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలి

మోత్కూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :

ప్రజా క్షేత్రంలో ప్రభుత ్వం అందించలేని సేవలు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ సేవలు మరువలేనివని ప్రజా కవి గాయకుడు జయరాజ్ అన్నారు. శనివారం జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మరియు పేదలకు పోస్టల్ ప్రమాద బీమా పాలసీ పంపిణి కార్యక్రమానికి జయరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తుంగతుర్తి నియోజకవర్గంలోనే కాకుండా సూర్య పేట, నల్లగొండ జిల్లాల్లో పేద ప్రజలకు ఆర్థిక స్తోమత అందిస్తూ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ప్రజా ప్రతినిధులుగా ప్రభుత్వాలు చేయలేని పనులను ఆరాధ్య ఫౌండేషన్ అందించడం శుభ పరినామమని పదవులు లేకున్నా ప్రజల కోసం తాపత్రయ పడే ఇలాంటి వారికి పదవులు ఉంటే మరెన్నో సేవలు ప్రజలకు అందించగలరని అన్నారు. ప్రజా కవి, గాయకుడు దరువు అంజన్న మాట్లాడుతూ 8000 మందికి పోస్టర్ ప్రమాద



బీమా పాలసీని అందించడం ఆరాధ్య ఫౌండేషన్ యొక్క గొప్పతనానికి నిదర్శనమన్నారు. మోదుగుపూల ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయ సహకారాలు అందిస్తున్న ఫౌండేషన్ గొప్ప తనాన్ని ఆయన కొనియాడారు. ఆరాధ్య ఫౌండేషన్ తాడోజు వారిణి శ్రీకాంత్‌రాజ్ మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం సేవలు అందించడం లేదని తను జన్మించిన తుంగతుర్తి గడ్డకు సేవ చేయాలనే సహృదయంతో ఆరాధ్య ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. కొంత మంది ప్రతిపక్ష నాయకులు ఆరాధ్య ఫౌండేషన్ను విమర్శించడం ఆయన తప్పుబట్టారు. సమావేశానికి ముందు కొత్త బస్టాండ్ నుండి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు 1000 మందితో బారీ ర్యాలీ నిర్వహించి గాంధి, అంబేద్కర్, పూలె, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు దండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిలివేరు గురుస్వామి, ఐపిఓ నార్త్ డివిజన్ సిలివేరు రవి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు కల్వల నాగేష్, సైమన్, గనగాని నర్సింహ, కాగితాల నర్సిరెడ్డి, ఎస్ఎన్ చారి, జహంగీర్, దబ్బెటి సోంబాబు, మామిడాల సర్పంచ్ బెడిద కర్ణాకర్, పతేపురం విజయ్, సామ అంజ నేయులు, ఉప్పలయ్య, కల్వల నరేష్, వెంకట్, వంశి, శ్రీకాంత్, సురేష్, ఉదయ్, సైదులు, నాగ రాజు, రాంబ్రహ్మం, తుంగతుర్తి నియోజకవర్గం అన్ని మండలాల ఆరాధ్య ఫౌండేషన్ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మోటకొండూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :

బాలల హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిఈఓ కె.నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో యాత్ర స్వచ్చంద సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ బాలల హక్కులపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాత్ర స్వచ ్ఛంద సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగంను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, సాంకృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా నూతన పాఠశాల భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని కె.నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి,



ఎంఈఓ బచ్చు లక్ష్మీనారాయణ, వంటేరు సురేష్‌రెడ్డి, రేగు బాలనర్సింహ, ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ భూమండ్ల రవీందర్, టిఎంసి సెంట్రల్ కమిటి మెంబర్ శ్రీనివాస్, సిఆర్ఎస్‌డి కోఆర్డినేటర్ సోమశేఖర్, ఉపాధ్యాయులు వినోద్‌కుమార్, విశ్వరూపం, శ్రీదేవి, శ్రీనివాస్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పఠనాశక్తి పెరిగేందుకు గ్రంథాలయాలు ఉపయోగం

భువనగిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త :

పిల్లల్లో పఠనాశక్తి పెరిగేందుకు తరకు గ్రంథాలయాలు సందర్శింపజేయాలని గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులుగా జిల్లా కేంద్ర గ్రంథాయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ వ్యవహరించగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో చదువే అలవాటు పెరగాలంటే కమ్యూనిటీ రీడింగ్ చేయించాలని, తల్లిదండ్రులు పిల్లలను తీసుకుని గ్రంథాలయాలకు తరకు వచ్చి పిల్లల్లో పఠనా శక్తి పెంచాలని అన్నారు. పిల్లలు బిగ్గరా చదివినట్లైతే వారిలో ఆత్మస్తైర్యం పెరుగుతుందని



అన్నారు. గ్రంథాలయం లోపల పుస్తకాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజి ప్రధాని స్వర్గీయ ఇంధిరా గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నజిమా నస్రీన్ సలావుద్దిన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు లావణ్య, పడిగెల రేణుక ప్రదీప్, గ్రంథాలయ కార్యదర్శి ఎం.సుదీర్, గ్రంథల పాలకులు టి.మదుసూదన్‌రెడ్డి, వైజయంతి, గ్రంథాలయ ఉద్యోగులు రుకోదర్, టి.యాదగిరిస్వామి, కావ్య, శ్రీను, అంజనేయులు, సంపత్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

మోటకొండూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని మదిరె గ్రామం రాయికుంటపల్లికి చెందిన సింగిరెడ్డి నర్మదకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.40 వేలు మంజూరు కాగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య ఆద్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోకాళ్ల కవిత అనంతరెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ గందమల్ల మదు, ముత్తిరెడ్డి అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా దాసరి పాండు

భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :



తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా భువనగిరి పట్టణానికి చెందిన దాసరి పాండును ఎన్నుకున్నారు. ఈ నెల 18,19న హన్మకొండలో జరిగిన మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రా ష్ట్ర 4వ మహాసభలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలపై కనీస వేతనం అమలు చేయాలని, నిరంతర పోరాటం నిర్వహిస్తామన్నారు.

## వడపర్తిలో మరుగుదొడ్ల దినోత్సవం

భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని వడపర్తి గ్రామంలో ప్రపంచ మరుదుదొడ్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు టాయిలెట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి మనెమ్మ, పంచాయతీ కార్యదర్శి కె.జుబైర్, ప్రధానోపాద్యాయులు గుర్రాల రాజు, రమేష్, శైలజ, అంగన్‌వాడి టీచర్ రజిని, విఓఏ రేవతి, రాజమ్మ, కరుణాకర్, ఆనంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

గుండాల, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని సుద్దాల సర్పంచ్ గూడ ఉపెంద్ర మామ గూడ వీరస్వామి శుక్రవారం సాయంత్రం చని పోయారు. మృతుని కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, పిసిసి సభ్యులు అండెం సంజీవ రెడ్డి, బీర్ల అయి లయ్యతో పాటు వివిద పార్టీల నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపిపి తాండ అమరావతి శోభన్, మాజి జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, మాజి జెడ్పిటిసి మందడి రామకృష్ణరెడ్డి, కోలుకొండ యాదగిరి, మాజి ఎంపిపి సంగి వేణుగోపాల్, నూనెముంతల వెంకటేశ్వర్లుతో పాటు వివిద పార్టీల నాయకులు, అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## గౌడ సంఘ భవనానికి బడ్జెట్ కేటాయించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని దంతూరు గ్రామంలో బీసి కమ్యూనిటీ హాల్ నూతన భవనం కోసం శనివారం ఎంపిటిసి బత్తుల మాదవి శ్రీశైలం గౌడ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పదించి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, ఉపసర ్పంచ్ సుర్వి కాటం రాజు గౌడ్, సుర్వి యాదయ్య, కాటెపల్లి బుచ్చయ్య గౌడ్, కాసుల చిన్న సత్తయ్య, సుర్వి వెంకటేశ్ గౌడ్, సుర్వి శివ శంకర్‌గౌడ్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంధిరాగాంధి జయంతి ఉత్సవాలు

వలిగొండ, నవంబర్ 19 ప్రభాతవార్త :



భారత తొలి మహిళా ప్రధాని ఇంధిరాగాంధి జయంతిని పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆద్వర్యలో స్థానిక రాజీవ్‌గాంధి విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి నూతి రమేష్‌రాజ్ మాట్లాడుతూ ఇంధిరమ్మ కాలంలో గరీబీ హటావో నినాదంతో ఇంధిరమ్మ ఇండ్లు రైతుల కోసం రూ.50 కోట్లు దాటిన 14 బ్యాంకులను జాతీయం చేసి రైతులకు అందు బాటులోకి తెచ్చిన ఘనత ఆమెదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అద్యక్షులు కంకల కిష్టయ్య, పాశం సత్తిరెడ్డి, బొల్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, సహదేవ్, పబ్బు సరేందర్, కాసుల వెంకన్న, పాలకూర వెంకన్న, కొండూరు సాయి, ఎమ్మె శేఖర్, బచ్చు చంద్రమౌళి పాల్గొన్నారు.

# పరిపాలనలో ఇందిరాగాంధీది చెరగనిముద్ర: కర్నాటి

*హాలియా, ప్రభాతవార్త.*

ః సంక్షోభాలు ఎదురైన ప్రతిసారి కఠిణమైన నిర్ణయాలు తీసుకొని పరిపాలనలో చెరగని ముద్ర వేసిన మహానీయకురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ అని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శనివారం ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్యక్షతన హాలియా ప్రధాన సెంటర్‌లో ఇందదిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందదర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం హాలియాలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహి స్తునత్న నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం



మాట్లాడుతూ ఇందిరా గాంధీ పేరు వినగానే తెగింపు , ధైర్యం, అత్మవిశ్వాసం, సాధికారిత, పట్టుదల అన్ని కలిసి ఏకకాలంలో గుర్తుకు వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంక ట్‌రెడ్డి, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, జూపల్లి శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, పిల్లి అంజనే యులు, కుందూరు రాజేందర్‌రెడ్డి, రమణారెడ్డి, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, మజహర్, పాండునాయక్, పాంపాటి శ్రీనివాస్, నామని సుధాకర్, తక్కెళ్లపల్లి సైదులు, రామాంజిరెడ్డి, హనుమంతరావు, గడ్డం రమణ య్య, బొంగరాల ఏసురాజు, అమరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, అను ముల అంజి, కొండల్, రావుల శ్రీనివాస్, సాజిద్, కూరాకుల శ్రీనివాస్, కానమోను రాజు, నాగరాజు, కృష్ణమూర్తి, వసంత్‌కుమార్, నర్సింహా, మహేష్, ప్రకాష్‌రెడ్డి, నవీన్, శ్రీకాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజీనామా

*ఆలేరు టౌన్, ప్రభాతవార్త.*

ఆలేరు పట్టణ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ యాదాద్రి బువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శనివారం తన రాజీనామా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా విద్యార్థి యువజన నాయకుడిగా పార్టీ పటిష్ట కొరకు, అహర్నిశలు కృషి చేయడం జరిగింది అని, పార్టీలో కష్ట నష్టాలను భరిస్తూ, పార్టీ బలోప్ తానికి పని చేయడం జరిగింది అని . ఆలేరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, (ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశానని . -పార్టీ కష్ట సమయంలో, పార్టీని నమ్ముకొని, పని



చేస్తున్నప్పటికీ కేవలం ఆలేరు పట్టణ , కాంగ్రెస్ లో ఒక వ్యక్తి తన స్వార్థం కోసం, స్వలాభం కోసం, పార్టీని అభ్రష్టుపట్టిస్తూ, పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తూ , పార్టీకి నష్టం చేస్తున్నాడు. కార్యకర్తల మధ్య విద్వేషాలను పెంచి కుమ్మలాటలన ప్రోత్యహిస్తున్నాడు. అంతేకాకుండా పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను సైతం, అసభ్యపదజాలంతో దూషిస్తూ, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్నాడు. పార్టీలో ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటూ, ఇదేంటి అని ప్రశ్నించిన వారిపై తీవ్ర పదజాలంతో దూషిస్తూ, పార్టీకి నష్టం చేస్తున్నప్పటి పార్టీలో దిద్దుబాటు చర్యలు లేకపోవడం బాధాకరం. ఈ పూర్తి విషయాలు నేను, పార్టీ నాయకులు గతంలో చాలాసార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఒక వ్యక్తి కారణంగా చాలా. మంది కార్యకర్తలు పార్టీని, వీడు తున్నప్పటికీ పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. కావున నేను, కాంగ్రెస్ పార్టీ కి ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం

*దేవరకొండ, నవంబర్ 19, ప్రభాతవార్త:*

మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మరుగుదిడ్డి దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీవో రామచంద్రయ్య హాజరై సర్పంచ్ శ్రీను నాయక్ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజల చేత ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కు కట్టుబడి ఉంటామని, మా ఇంటికి పరిసర ప్రాంతాలను మేము పనిచేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని, పరిసర ప్రాంతాలలో చెత్త వేయమని ,చెత్తను సేకరించి గ్రామ పంచాయతీకి అందిస్తూ ఒకరినొకరం అవగాహన కల్పించుకుంటామని , ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు, మరుగుదిడ్డిని వాడాలని మరుగుదిడ్ల వాడకం పరిసర ప్రాంతాలకే కాక మనందరికీ శ్రేయస్కరమని, ప్రతి ఒక్కరికి తెలిసేటట్టు గ్రామ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటామని, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో



నూటికి నూరు శాతం విజయవంతం చేసేందుకు మా వంతు కృషి చేస్తామని అందరితో ప్రమాణం చేయించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కీర్తి, కార్యదర్శి విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ సక్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు: ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి

*రాజపేట, నవంబర్ 19 ప్రభాతవార్త*

ఆయిల్ పామ్ పంట సాగుకు ఖర్చు తక్కువగా ఉంటుందని, దీంతో నిరంతర దిగుబడితో పాటు, రైతుల భావితరాలు కూడ లబ్ధి పొందే ఆవకాశం ఉందని ఆయిల్ ఫామ్ ఫెడరేషన్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం పాలడుగు రాజిరెడ్డి అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద పది ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించి మొక్కను నాటిన ఛైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే జనవరి 20వ తేదీ నుంచి జిల్లాలో 5,800 ఎకరాల్లో ఈ పంట సాగు చేయాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటికే 3,800 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చి పేర్లు నమోదు చేయించారని చెప్పారు. ప్రస్తుతం వరి కోతలు దాదాపు అన్నిచోట్లా పూర్తవుతున్నందున సాం ప్రదాయ సాగు నుంచి అధిక ఆదాయం సాగు దిశగా రైతులను మళ్లించేందుకు ఇది మంచి తరుణం అని సూచించారు.ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ పంటకు తెగుళ్ళ, చీడపీడల బాధ చాలా తక్కువగా ఉంటుందన్నారు. రైతులు8 మూడేళ్లపాటు పంటను రక్షిస్తే, 30 సంవత్సరాలు వారిని పోషిస్తుందన్నారు. మొదటి 3సంవత్సరాలు అంతర పంటలుగా మొక్కజొన్న, కంది, కూరగాయ పంటలు సాగు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచా వీరారెడ్డి, జడ్పిటిసి చామకూరి గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగోని బాలమణి గౌడ్ ,రాజపేట మండల గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో మహా పడిపూజ

*రాజాపేట, నవంబర్ 19 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం రోజు పుల్లూరి ఉపేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు శనివారం ఆయన వివరాలు తెలుపుతూ బ్రహ్మశ్రీ డాక్టర్ భార్గవ గురుస్వామి వారిచే ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఎస్ వి గ్రూప్స్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మరియు పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల ఎండి పుల్లూరి ఉపేందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులై ఆశీర్వాదం పొందాలని కోరారు.

## ఎస్.ఐ.కి బీజేపీ వినతి పత్రం



*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 19:*

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడికి ప్రేరిపించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై, దాడికి పాల్పడిన టీఆర్ఎస్ గుండాలపై చట్టపపరమైన చర్యలు తీసుకోవాలని అనుముల మండల బీజేపీ అధ్వర్యంలో హాలియా ఎస్.ఐ.కి క్రాంతికుమార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు బైరబోయిన శంకర్, మాట్లాడుతూ ధర్మపురి అరవింద్‌కు రాజకీయంగా ఎదుర్కొలేక ఇలాంటి బౌతికదాడులు చేయడం దారుణమని, దొరలపాలనకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ అరాచకాలు ఎక్కువయ్యాయని రాబోయో రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు నంద్యాల ప్రవీణ్‌కుమార్, సీనియర్ నాయకులు అకుల నరేష్, కస్తూరి మధు, వనం రామాంజి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 19:*

అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల శ్రీకాంత్‌రెడ్డి తండ్రి నిమ్మల గోపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై గోపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, కెవి రామారావు, వెంకట్‌రెడ్డి, మన్నెం రంజిత్‌యాదవ్, అల్లిపెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించాలి



*పెద్దవూర, నవంబర్ 19 ప్రభాతవార్త:*

ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లలు ఏలా చదువుతున్నారు, ఏలా ప్రవర్తిస్తున్నారో గమనించాలని ప్రధానోపాధ్యాయురాలు రూప అన్నారు. శనివారం పిటిఏ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రతి ఒక్క విద్యార్థి స్థాయి, వారు ప్రవర్తించే తీరును విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటకు వచ్చిన కంచర్లకు సన్మానం

*రాజపేట, నవంబర్ 19 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి శనివారం మొదటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణులు పొట్టిమర్రి చౌరస్తా వద్ద ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి సన్మానించి స్వాగతం పలుకగా ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్ జడ్పిటిసి గోపాల్ గౌడ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ నాయకులు ఎడ్ల రామచంద్రారెడ్డి బిళ్ల శ్రీనివాస్ బెడిది వీరేశం సామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పని చేస్తున్న ప్రభుత్వాలను ప్రజలు ఆశీర్వదించాలి

## ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నూతనకల్, ప్రభాతవార్త

పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించి అనంతరం నూతనకల్ గ్రామాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రాలు చేయలేనంత అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని అన్నారు పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి సర్పంచులు కొంపెల్లి రామ్ రెడ్డి తీగల కరుణాశ్రీ ఎంపీటీసీలు పన్నాల రమ మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బిక్కి బుచ్చయ్య గాజుల తిరుమల్ రావు లింగారెడ్డి ప్రశాంత్ సురేందర్ నాయక్ శంకర్ నాయక్ పన్నాల సైదిరెడ్డి విజయ్ సాగర్ మురళి యాదగిరి పాల్గొన్నారు



## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

నాగారం, ప్రభాతవార్త

మండల అభివృద్ధి కొరకు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఆయన



కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సర్వసభ్య సమావేశనికి హాజరుకాని రోడ్డు భవనాల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న, జిల్లా డీసీసీ మెంబర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి ,తిరుమలగిరి పిఎసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపీడీవో శోభారాణి డిటి కంటమయ్య వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ వారి ప్రోత్సాహక బహుమతులు అందజేత



నాగారం, నవంబర్ 19, ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో శనివారం విద్యార్థినులకు కెనరా బ్యాంకు వారి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గడ్డం సోమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రతి సంవత్సరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు 2500 నుండి 5000 రూపాయల వరకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయ్ శర్మ ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న ఫీల్డ్ ఆఫీసర్ ప్రతిక్ కేశవ్ భార్గవ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్లపహాడ్‌లో అయ్యప్ప పడి పూజ



పెన్‌పహాడ్ నవంబర్ 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో గ్రామానికి చెందిన దాచేపల్లి సాయి ధర్మపత్ని త్రివేణి ఇంటి ఆవరణలో అయ్యప్ప పడిపూజను వేద పండితులచే, అయ్యప్ప స్వాములు గురు స్వాములు పూజ నిర్వహించారు అయ్యప్ప స్వామికి పంబ, నెయ్యి ,పాలు, తేనె పంచదార పన్నీరు చందననీ కుంకుమ విభూతి వివిధ రకాలుగా పంచామృత అభిషేకాలు నిర్వహించారు అంతకుముందు నిత్య అన్నదాన కార్యక్రమం చేపడుతున్న అన్నదాతలు వెన్న సంజీవరెడ్డి, అంజి రెడ్డి, అన్నదానం ప్రారంభించారు స్వాములు పుష్టిగా ఆహారం తీసుకున్న తర్వాత అన్నదాత సుఖీభవ అని ఇరువురి దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, నాగయ్య, యాదగిరి, శంకర్, సైదులు, లోకేష్, అజయ్, నగేష్ యాదవ్, డీలర్ వెంకన్న, భక్తులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి: ఎంపీ బడుగుల

సూర్యాపేట, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ సకలాంగులకు దీటుగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో ఉన్న దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని వారి జీవనశైలిలో మార్పు తెచ్చుకోవాలన్నారు. జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని దివ్యాంగులకు క్రీడ పోటీలు మానసిక శారీరక దృఢత్వంతో పాటు వారిలో పోటీతత్వం పెరుగుతుందని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని



సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 18 వేల మంది దివ్యాంగులకు దివ్యాంగ పెన్షన్ లభిస్తుందని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో జిల్లా మంత్రి గారి సహకారంతో దివ్యాంగ ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందని, త్వరలో దివ్యాంగుల సంక్షేమం కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని, దివ్యాంగ విద్యార్థులకు కార్పొరేట్ విద్యని అందజేసేందుకు ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు. దివ్యాంగుల క్రీడా పోటీలను ఉద్దేశించి జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ మాట్లాడుతూ డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లాస్థాయిలో గెలుపొందిన దివ్యాంగ క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, దివ్యాంగుల సంక్షేమం కోసం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా మారముల ప్రాంతాలకు విస్తరింప చేశామని, క్షేత్రస్థాయిలో దివ్యాంగుల సమగ్ర సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్ని రంగాలలో దివ్యాంగులు రాణించే విధంగా జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణ శ్రీనివాస్ జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ వార్డు కౌన్సిలర్ తాహెర్ జిల్లా కార్యాలయ సూపర్డెంట్ హుస్సేన, సిడిపివోలు శ్రీవాణి , కిరణ్మయి, శ్రీజ విజయ్ చంద్రిక , జిల్లా సమన్వయకర్తలు పి . సంపత్, వినోద్ జిల్లా దివ్యాంగ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మదనాచారి, నయుం, జహీర్ బాబా, చిలక నాగేశ్వరావు చింత సతీష్, గిద్ద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు నేటి విజ్ఞాన భాండాగారాలు

తుంగతుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త



గ్రంథాలయాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని ఎంపీపీ గుండా గాని కవితా రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాల భాగంగా పాటల పోటీ క్విజ్ వ్యాసరచన వ్యక్తిత్వ ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ,యువత గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠన చేసినప్పుడే విజ్ఞాన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి బోయిన లింగయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య ప్రధానోపాధ్యాయులు యాకయ్య ఎర్ర హరికృష్ణ , భాస్కర్, వంశీ గౌడ్, తడకమళ్ళ రవికుమార్, కృష్ణవేణి సుభాషిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా బిజెపి శ్రేణుల నిరసన

తుంగతుర్తి, ప్రభాతవార్త

నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ పార్టీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా మెయిన్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ జాగృతి గుండాలు విచక్షణ రహితంగా దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు పాల్పడడం టిఆర్ఎస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఉన్నత పదవిలో ఉండి లిక్కర్ మాఫియాలో పాత్రధారి అయిన కవిత ఎంపీ అరవింద్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్రత్యక్ష దాడులకు పాల్పడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళ అయి ఉండి



ఎంపీ అరవిందు పై చెప్పుతో కొడతా లంటూ అనడం ఆమె అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లేసి గెలిపించి న ఎంపీ అరవింద్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు . టిఆర్ఎస్ నాయకులు ఇలాంటి దాడులకు ప్రోత్సహిస్తే బిజెపి కార్యకర్తలు కూడా అదే రీతిలో సమాధానం చెప్తారని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులకు పాల్పడ్డ వారిని గుర్తించి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా బిజెపి నాయకులు కాపా రవి గాజుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి అవసరమైన బడ్జెట్ కేటాయించాలి

భువనగిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలాంటి వ్యవసాయ ఆదారిత రాష్ట్రాల్లో రైతులకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ కోరారు. శనివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో వివిద స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో జరిగిన ఫ్రీ బడ్జెట్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు వరి పంటతో పాటు జొన్న, సజ్జ లాంటి ఇతర చిరు ధాన్యపు పంటులపై దృష్టి సారించాలని ఆమె కోరారు. జిల్లాలో ప్రస్తుతం 3 లక్షల ఎకరాల్లో వరి, 1.25 వేల ఎకరాల్లో పత్తి, 8,500 ఎకరాల్లో కందులు, పెసర లాంటి చిరుద్యాన్యాలు పండి స్తున్నారని ఆమె తెలపిఆరు. రైతులకు కూలీల బాధ లేకుండా గడ్డి తీసే మిషన్లు, దున్నడం కోసం ఉపయోగించే చిన్న చిన్న



మిషన్లు సబ్సిడిపై ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయ రంగంలో ముఖ్యంగా భూసార పరీక్షా, పంటల ఉత్పత్తి, పాడి పెంచుటకు రైతులకు శిక్షణ, సబ్సిడిపై విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న పాడి, పౌల్ట్రి, ఫిషరీస్‌లకు కూడా బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అగ్రినెట్ వర్క్ జాతీయ కన్వీనర్ గురుప్రీత్ సింగ్‌తో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం అధ్యతన జరిగిన ఈ సమావేశంలో పీపుల్స్ మాని టరింగ్ కమిటి జాతీయ నాయకులు శ్రీనివాస్, సిబిజిఎ నాయకులు సోమశేఖర్, వివిద స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఎం.డి మోలానా, బట్టు రామచంద్రయ్య, అంజయ్య, కొడారి వెంకటేష్, కానుగంటి శ్రీశైలం, హిరాలాల్, బాలకృష్ణన, యాదిగిరిగుట్ట మాజి మార్కెట్ కమిటి చైర మ్‌న్ మల్లేశం, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, పులిపరుపుల మల్లేశం, రైతులు నర్సయ్య, సత్యనారాయణ, కౌలు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలపై తల్లిదండ్రులు దృష్టి సాదించాలి

భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :

విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం రాయ గిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సంయుక్త తల్లిదండ్రులు, ఉపాద్యాయ పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు పనుల వత్తిడిలో ఉన్నప్పటికీ కొంత సమయం కేటాయించి పిల్లలతో మాట్లాడాలని పాఠశాలకు సంబంధించిన విషయాలు తెలుసుకుంటూ చర్చించాలన్నారు. చిన్నప్పుడు వారితో మాట్లాడకుంటే పెద్దయ్యాక అవకాశం దొరకపోవచ్చున్నారు. ప్రతీ నెల 3వ శనివారం నిర్వ




హిస్తున్న పిటిఏ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. అమ్మాయిల విషయంలో తప్పుగా వ్యవహరించినా, నిర్లక్ష్యంగా ప్రవర్తించినా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక అడీషనల్ కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం చేయుత పేరుతో 60 రోజుల కార్యక్రమాన్ని రూపకల్పన చేశా మన్నారు. స్మార్ట్ క్లాసెస్ నిర్వహణ ద్వారా విద్యాబోధనలో మార్పు లకు మన జిల్లా ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, ప్రధానో పాద్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్ ఎన్న బోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణ చందర్, కమీషనర్ నాగిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఎస్.వెంకటేశ్, ప్రధానోపాద్యాయురాలు డి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి



భువనగిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 41 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద యువతుల వివాహాల కోసం రూ.లక్ష 116 చొప్పన ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కింద న్నారు. ఎమ్మెల్యే పైళ్ళ పౌండేషన్ ఆద్వర్యంలో పట్టు చీర, పట్టు దోతి, కండువ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పిటిసి సుబ్బారు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు జనగాం పాండు, రైతుబందు సమితి కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, జిల్లా నాయకులు బల్గూరి మదుసూదన్‌రెడ్డి, కేశవపట్నం రమేష్, నీల ఓంప్రకాష్ గౌడ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేశ్, బొక్క కొండల్ రెడ్డి, కంచి లలిత, ఉడుత శారధ, మట్ట పారిజాత, సర్పంచ్‌లు కడమంచి ప్రభాకర్, కస్తూరి మంజూల శ్రీశైలం, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బాతుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగు దొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల వెంకట స్వామి, జెడ్పిటిసి సుబ్బారు బీరుమల్లయ్య, సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపిడిఓ గుత్త నరేందర్‌రెడ్డి, యువజన సంఘాల నాయకులు సరగడ కరణ్, ఎల్లంల వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

మోత్కూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని శనివారం బాలల సభ నిర్వహించారు. విద్యార్థులు వ్యాఖ్యాతలుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపన్యాసాలు, ఆటలు, నాటికలు, నృత్యాలతో తెలంగాణ తల్లి, చాచ నెహ్రూ వేశాధరణతో విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు అగ్గి రాములు, లింగమల్లు, కృష్ణ, వీరాచారి, స్వప్న, నాగలక్ష్మి, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కరపత్రం విడుదల

భువనగిరి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త :



నవంబర్ 26న వికలాంగుల హక్కుల పోరాటసమితి ఆద్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, విజయవంతం చేయాలని విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొడిదల నగేష్ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వికలాంగుల పెన్షన్ రూ.6000 పెంపు కోసం వికలాంగుల సంక్షేమ శాఖ స్వతంత్రత కోసం పోరాటానికి సిద్దం కావాలని అన్నారు. అలాగే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ టీచింగ్ హాలులో నిర్వహించ బడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బర్రె శంకర్, కారిమిగుల యాదగిరి, ఎస్‌కె శబ్బీర్, జాగిళ్లపురం అయిలయ్య, జిల్లా నాయకులు రేపాక శ్రీను, లాలయ్య, సంచు దేవయ్య పాల్గొన్నారు.

# బోధకాల కిట్ల పంపిణి

అడ్డగూడూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోదకాలు(ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్స్ పంపిణి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఫైలేరియా వ్యాధి బాధితులకు సుమారు 223 మందిని గుర్తించి కిట్లను ఇవ్వడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఫైలేరియా వ్యాధి నుండి చర్మ సంబందిత నివారణకు ఇతరులకు సోకకుండా, వ్యాది పెరగకుండా ఫైలేరియా కిట్‌లోని మందులు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాములు జ్యోతి, ఎంపిడిఓ చంద్రమౌళి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు జోసెఫ్, మండల ప్రత్యేక అదికారి కృష్ణ, స్థానిక సర ్పంచ్ బాలెంల త్రివేణి, ఆరోగ్య సిబ్బంది, పలు పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :



అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందని సుత్తోజు నాగమణి ఇటీవల ఒక ప్రమాదంలో మరణించింది. ఆమెతో చదువుకున్న తోటి స్నేహితులు 2002-03 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నెహితులు చిన్న వయస్సులో తమతో చదువుకున్న స్నెహితురాలు అర్ధాంతరంగా చనిపోవడంతో ఆమె కుటుంబానికి బాసట నిలిచేందుకు తమ వంతు సహాయంగా రూ.30 వేలను నాగమణి భర్త కుమారస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి బీరప్ప, పూజరి సైదులు, ఒగ్గు విజయ్, జిల్లా సుధాకర్, పెండెల యాదగిరి, తాటిపాముల యాదగిరి, తోటి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ధైద సహాయం

నకిరేకల్, నవంబర్19 ప్రభాతవార్త



నకిరేకల్ మునిసిపాలిటీ పరిధిలోని మొండివారికాలని పేద కుటుంబానికి చెందిన అనాధ నాగిల్ల పూలమ్మ మృతి చెందగా మృతి చెందడంతో ఆమె మృతదేహానికి టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి ధైద రవీందర్ ఘనంగా నివాళులర్పించి దహనసంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసల నారాయణ, బ్రహ్మాచారి, యం.డి.యూసుఫ్, మాచర్ల నరేష్, పందిరి సతీష్, బక్కులు, సోమయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*

తెలంగాణలో రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్యార్డ్ లో రూ.1.04కోట్లతో నిర్మించిన షాపింగ్‌మాల్ (కాంప్లెక్స్ )ను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. రైతులకోసం రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. గతంలో వ్యవసాయం దండగా అంటే



స్వరాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. రైతు బంధు పథకం ద్వారా రెండు పంటలకు పెట్టుబడి సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతల కష్టాలు తీరాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీతజనార్ధన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్లు నాగార్జునరెడ్డి, శ్రీనివాసరావు, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసిలు బూషిపాక వెంకటయ్య, ఎ.టి. రాధికాకృష్ణ, ఎంపిడిఓ డానియేల్, ఎంపిఓ కేదారానాథ్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు మేకల కాశన్న, గుర్రం రాములు, గిరమోని శ్రీను, ఎం.ఎ.ఖలీమ్, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సురేష్, తండు శ్రీను, జయవర్ధన్, నరేష్, బాలయ్య, ఆర్కపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

### దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*

రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శనివారం డిండి మండలంలోని గోనబోయినపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ గారు అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. సాగు నీటిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో రాష్ట్రంలో అనూహ్యంగా పంట దిగుబడి పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలను గుర్తించి అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల బారి నుంచి అదుకుంటున్నారన్నారు. పెట్టుబడి సాయంతో టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కొత్త చరిత్రను సృష్టించిందని రైతు శాసించే స్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు,మార్కెట్ చైర్మన్



శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు తూమ్ నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాసరావు,స్థానిక సర్పంచి అలివేలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య, కోఆప్షన్‌సభ్యులు జహంగీర్, రాఘవాచారి, గద్దర్ శ్రీను, శంకర్‌నాయక్, వాడిత్య బాలు,ఎంపీటీసీలు సర్యనాయక్, వెంకటయ్య, బొడ్డుపల్లి జయంత్, బొడ్డుపల్లి కృష్ణ, అర్జున్, హర్యానాయక్,లక్ష్మణ్‌నాయక్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

*కొండమల్లేపల్లి,నవంబర్ 19 ప్రభాతవార్త*

సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతి కుటుంబంలో మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకొని ఆరోగ్యమే మహా భాగ్యంగా పరిసరాలను పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో స్వచ్ఛత ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ గృహాలలో చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణ పాటుపడాలని అన్నారు. తమ చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అంటు



వ్యాధులు దరి చేరవని దీంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్,యంపిడివో బాలరాజరెడ్డి,ఉపసర్పంచి గంధ సురేష్, మండల స్పెషల్ అధికారి నర్సింహ్మారావు, ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారయణ, వార్డు సభ్యులు కొడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, వరికుప్పల పాండు, తోటపల్లి శ్రీను, నల్లా నర్సింహ, కోత్ర లోక్యానాయక్, ఎబినైజర్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలాల దినోత్సవ వేడుకలు

*కొండమల్లేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలేని జ్యోతిని ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ దేశంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఏ విధంగా ప్రణాళికలను అమలుపరిచి స్థిరజీవన ప్రమాణాలు పెంచారో తెలియజేశారు. నెహ్రూకు చిన్న పిల్లలు అంటే అమితమైన ఇష్టమన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో బాలబాలికలు, చిన్నారులు ఆట పాటలతో పాటు డ్రాయింగ్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, వ్యాసరచన, వకృత్వ పోటీలు ఫ్యాషన్ షో వంటి పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన



విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ పర్సన్ సుల్తానా. ఉపాధ్యాయులు బాలయ్య, యశ్వంత్, ప్రత్యూష,నాగమణి, శైలజ, రాధిక, సువర్ణ, నిఖిత, విజయలక్ష్మి, నిరీక్షణ, ధన లక్ష్మి, ధనమ్మ, అనంతలక్ష్మి, మాధవి, శోభారాణి, దీపిక, సరస్వతి, వర్ష, సంధ్య, ఉమా, చిన్నా, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ డిండి క్రికెట్ క్లబ్ (డిసిసి) ఆధ్వర్యంలో శనివారం డిండికి విచ్చేసిన టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మండలకేంద్రంలో ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు, యువకులు పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కొరకు సిద్ధమవుతున్నారని, వారికి సరైన గ్రౌండ్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో డిసిసి క్రికెట్ క్లబ్ సభ్యులు, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎం.ఎ.ఖలీమ్, జయవర్ధన్ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగురవేయాలి

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*



ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి ముదిరాజ్ కుటుంబసభ్యుడు ముదిరాజ్ జెండాను ఎగురవేయాలని ముదిరాజ్ సంఘం మండల సంఘం అధ్యక్షులు గిరమోని శ్రీనుముదిరాజ్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం డిండిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తయారు చేసిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెపల్లెకు ముదిరాజ్ జెండా, ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా అన్న నినాదంతో ముదిరాజ్‌లు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి నూకం వెంకటేష్ ముదిరాజ్, పోలం లక్ష్మణ్‌ముదిరాజ్, పోలం ఈశ్వరయ్యముదిరాజ్, కటికర్ల కరుణాకర్‌ముదిరాజ్, కటికర్ల లింగమయ్య ముదిరాజ్, పోలం సురేష్ ముదిరాజ్, తవిటి సుధాకర్‌ముదిరాజ్, బల్మూరి సాయిబాబాముదిరాజ్, పుట్ట తిరుపతయ్యముదిరాజ్, పోలం శేఖర్‌ముదిరాజ్, గిరమోని శ్రీనుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*కొండమల్లేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లుతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆమె మన భారతదేశానికి ఎంతో ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. గరీబీ హటావో అన్న నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలించేందుకు ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచి గడ్డం శ్రీరాములు, ఉప సర్పంచులు ఏకుల సురేష్, మంగ్యానాయక్, జాగాటి భాస్కర్, అందుగుల బక్కులయ్య, అందుగుల లింగయ్య, యండిఖదీర్, సేవానాయక్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీను కుమారుడు వంశీ శనివారం మండల కేంద్రంలోని గుట్టపై గల హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ సన్నిధిలో అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ తాతయ్య, నాయనమ్మ చాపల వీరయ్య, మంగమ్మల జ్ఞాపకార్థం వంశీ రూ. 10 వేలు అందజేసి ఆలయ సన్నిధిలో అన న్నదాన కార్యక్రమం నిర్వహించారని, చదువు రీత్యా ఇతర దేశాల్లో ఉన్నప్పటికీ చరవాణి ద్వారా మాట్లాడి స్వాములకు అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల, వారి దైవభక్తిని చాటిందన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**నడిగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త**

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులను ప్రవేశపెట్టి పూర్తిగావించిన ఘనత టిఆర్ఎస్‌కే దక్కిందన్నారు. పల్లెలన్ని అభివృద్ధిపథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. మిషన్ భగీరథ సత్ఫలితాలనిచ్చిందన్నారు. స శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, సిసి రోడ్లను నిర్మించి గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, టిఆర్ఎస్ నాయకులు సురేష్,



అనంతుల ఆంజనేయులు, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, ఉపసర్పంచ్ నసీమా, నాయకులు బడేటి చంద్రయ్య, నారాయణరావు, బొల్లం శ్రీనివాస్, భోనగిరి ఉపేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, జలీల్, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

### జిల్లా ఎఐటియుసి మహాసభలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**నడిగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త**

కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. స్థానికంగా శనివారం జరిగిన ఎఐటియుసి జిల్లా రెండవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు భీమా అందిస్తూ వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. రాష్ట్ర ఎఐటియుసి అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి నర్సింహరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. కార్మికుల







హక్కులను కాపాడకుండా అణచివేత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎఐయుటిసి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా అసంఘటిత కార్మికులకు పని భద్రత కల్పించకుండా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు పతనం కాక తప్పదన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటిని ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ఎస్‌కె లతీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, యల్లావుల రాములు, వెంకటేశ్వర్లు, ధనుంజయనాయుడు, మహ్మద్ అఫ్జల్, పల్లపు శ్రీనివాస్, మల్లిఖార్జున్, వీరన్న, రాజారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2 వేల మంది కార్మికులు మహాసభలో పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు

**మునగాల, నవంబర్ 19 ప్రభాతవార్త**

రాజ్యాంగ పరిరక్షణ కోసం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. మనువాదుల పాలనలో ధ్వంసమవుతున్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ఉద్యమాలు ఉదృతం చేయడం కోసం బీహార్ రాష్ట్రంలోని బెగురుసాయి పట్టణంలో డిసెంబర్ 3, 4, 5 తేదీలలో జరగనున్న కెవిపిఎస్ అనుబంధ జాతీయ సంఘ ముక్తి మంచ్ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ మహాసభలకు అత్యధిక సంఖ్యలో తరలుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రాజ్యాంగంలో దళితులకు కేటాయించిన హక్కులు, చట్టాలు సక్రమంగా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, మండల నాయకులు జిల్లా నవీన్, ఇంటూరి హుస్సేన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**కోదాడ రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త**

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానికంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా రన్ నిర్వహించారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులోని కరెంట్ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్, కూరగాయల మార్కెట్, షీ టాయిలెట్స్ ముందు ముగ్గులు వేసి పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పరిసర గ్రామాలు, ఇతర పట్టణాల నుండి కోదాడకు వచ్చే వారికి మరుగుదొడ్లు అందుబాటులో ఉండే విధంగా గూగుల్ మ్యాపు ద్వారా కూడా వాటి ప్రదేశాలు తెలిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ బహిరంగంగా మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లు ఉపయోగించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేసే వారిపై అపరాధ రుసుములు విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీహర్ష, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఇఇ భవాని, సిఆర్‌పిలు రాణి, కెజ్జమ్మ, మాధవి, రాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**నడిగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త**

పాలకులు జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. స్థానికంగా శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ప్రభుత్వాలను ఏర్పాటు చేసి అగ్రవర్ణాల ఉన్నతికై పని చేస్తున్నాయన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అన్ని కులాలకు వర్తింపజేయాలన్నారు. మంత్రి పదవుల కేటాయింపులో కూడా వివక్ష చూపుతున్నారన్నారు. సామాజిక న్యాయం పాటించకుండా అగ్రవర్ణాలకే ఎక్కువ ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్‌లు ఇస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతున్నాయన్నారు. బిసిల మద్దతుతోనే రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంబాబు, అశోక్, కృష్ణ, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టి కృష్ణయ్యకు సన్మానం

**కోదాడ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త**



ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా సీనియర్ బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య నియామకమైన సందర్భంగా శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూల బొకేలు, శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు అన్ని వేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు యశ్వంత్, సాతులూరి హనుమంతరావు, ఒరుగంటి పురుషోత్తం, నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, దుగ్గి వెంకటేష్, చల్లా వెంకటకృష్ణ, గడ్డ మహేశ్వరి, కొల్లి రవికుమార్, తడకమళ్ల ఉదయ్‌కుమార్, కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, పిడతల శంకర్‌రావు, పెనుగొ ండ శ్రీనివాసరావు, రౌతు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

**నడిగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ షరీఫ్ కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. ఎస్‌ఎ-1 పరీక్షలో సాధించిన మార్కుల వివరాలను పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం

**మునగాల, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థులకు శనివారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల విద్యావసరాలకు గాను బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యా జ్యోతి పథకం కింద ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కలకోవ ఉన్నత పాఠశాలలోని ఆరుగురు విద్యార్థులకు రూ. 22,500 ఉపకార వేతనం అందించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువు విషయంలో పోటీతత్వంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్య ద్వారానే వినయం, జ్ఞానం, జీవన విధానంలో నడవడికపై అవగాహన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పప్పుల వీరబాబు, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్‌బాబు, విజయభాస్కర్, రమాకిరణ్, కళ్యాణ్, శ్రీను, వాసిమేకల సురేష్, లోకచారి, శ్రీనివాసచారి, గోపి, వెంకటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**మునగాల, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు గ్రామానికి చెందిన సింధు కేబుల్ ఆపరేటర్ శెట్టి గిరి ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 25 కెజిల చొప్పున బియ్యాన్ని శనివారం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆరు కుటుంబాలకు బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, నల్లపాటి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, రవి, పాపారావు, కేబుల్ ఆపరేటర్లు హుస్సేన్, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**అనంతగిరి, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన వేముల ప్రకాశం ఇటీవల మృతి చెందడంతో శనివారం బాధిత కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు రూ. 5 వేల నగదు, 50 కెజిల బియ్యం అందజేయగా ఖానాపురం టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంతోష్ రూ. 5 వేల నగదు, 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. పార్టీపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి రాణి, రేవల్లె కృష్ణ, సత్యనారాయణ, ఐతబోయిన వెంకటేశ్వర్లు, జాను తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనే సత్తాలేకనే ఎంపి ఇంటిపై దాడి

**నల్లగొండ టౌన్, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనే సత్తాలేకనే నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాలు దాడికి దిగడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహ్మారెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలను ప్రతి విమర్శలతోనే ఎదుర్కోవాలని కానీ ఇలాంటి భౌతికమైన దాడులకు దిగడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి దాడులకు స్పందించి బిజెపి కార్యకర్తలు దాడులకు దిగితే టీఆర్ఎస్ పార్టీ తట్టుకోగలదా అని ఆయన ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల్లో డబ్బు మద్యం వెదజల్లి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మునుగోడులో తిష్ట వేసి గెలిచింది కానీ అది ఒక ప్రజాస్వామ్య బద్ధమైన గెలుపేనా ఆయన ఎద్దేవా చేశారు. పోలీసుల డైరెక్షన్‌లోనే తెరాస నేతలు దాడులకు పాల్పడ్డారని, తెలంగాణను మరో బెంగాల్‌గా మారుస్తున్న టీఆర్ఎస్ అని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒక ఎంపి ఇంటిపైనే దాడి చేశారంటే సామాన్య ప్రజల సంగతి ఎంటో చెప్పనవసరంలేదని ఆయన అన్నారు. దాడికి బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూధన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు మోరిశెట్టి నాగేశ్వర్‌రావు, నాయకులు పెరిక ముని కుమార్, భూపాల్ రెడ్డి, యాదగిరి, గణేష్, జగ్జీవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కుక్కల భీభత్సం

**నార్కట్‌పల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో మరోసారి కుక్కలు భీభత్సం సృష్టించాయి. కొద్ది రోజుల క్రితమే గొర్రెలపై దాడి చేసి వాటిని కొరికి చంపిన ఘటన మరువక ముందే మళ్లీ గ్రామానికి చెందిన బొబ్బిలి భూపాల్‌కు చెందిన 3 గొర్రె పిల్లల్ని కొరికి చంపాయి. కాగా భూపాల్‌కు చెందిన గొర్రె పిల్లలను కొరికి చంపడం ఇది మూడవ సారి. ఇప్పటికి దాదాపు 10 గొర్రెలను అవి చంపాయి. తరచుగా ఊర్లో ఇలాంటి సంఘటనలు జరగడంవల్ల గొర్రె కాపర్లు చాలా నష్ట పోతున్నారని గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కుక్కల భయంతో పిల్లల్ని స్కూళ్ళకు పంపడానికి కూడా గ్రామస్తులు భయపడుతున్నారని, దీనిపై అధికారులు స్పందించి కుక్కలను చంపడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.



## దేశాభివృద్ధిలో ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

**నల్లగొండ టౌన్, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

దేశ అభివృద్ధిలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రకాశం బజారులో గల ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ కుటుంబం స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఇందిరా గాంధీ రాజభరణాల రద్దు, రూపాయి మూల్య న్యూనీకరణ, బ్యాంకుల జాతీయీకరణ వంటి నిర్ణయాలతో పాటు దేశ ప్రజల మనస్సు దోచుకున్నారన్నారు. పంట ఉత్పత్తిని పెంచడానికి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకు గరీబీ హఠావో నినాదం, 20 సూత్రాల పథకం వంటి ప్రజాకర్షక పథకాలు చేపట్టిందని, కూడు, గూడు, గుడ్డ, ఇల్లు అనే పథకంతో ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించిన ఘనత ఇందిరా గాంధీదన్నారు. అలీన దేశాల అధ్యక్షురాలిగా ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలిపి ఉక్కు మహిళగా పేరుపొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత వెంకటయ్య, నాయకులు ఆదిమల్ల శంకర్, వైస్ ఎంపిపి జిల్లేపల్లి పరమేష్, నాయకులు అల్లి సుభాష్ యాదవ్, నాగరాజు, జాన్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**నడిగూడెం, నవంబర్ 19 (ప్రభాతవార్త)**



స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రథమ మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు. 20 సూత్రాల పథకం, గరీబీ హఠావో, బ్యాంకుల జాతీయికరణ తదితర పథకాలను అమలు చేసి దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, విజయ్, వెంకన్న, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి రాష్ట్ర ఎఐటియుసి మహాసభలు

**నడిగూడెం, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

ఈ నెల 27 నుండి 29 వరకు ఎఐటియుసి రాష్ట్ర మహాసభలు యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి నర్సింహరావు తెలిపారు. శనివారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు నిర్వహించి 8 గంటల పని విధానాన్ని సాధించుకుంటే తిరిగి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదనకు గురవుతున్నారన్నారు. కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసేంత వరకు ఉద్యమిస్తామన్నారు. 1920 నుండి కార్మికుల సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎఐటియుసి మహాసభల్లో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మూడవ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**మునగాల, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో నాభిశిల, కనకదుర్గమ్మ, గ్రామ దేవతల తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నాభిశిల, కనకదుర్గమ్మ, గ్రామ దేవతలను ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 20, 21 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 20న మంగళతోరణం, ప్రభబండ్ల ఊరేగింపు, బోనాల సమర్పణ, 21న సుప్రభాతం, గణపతి పూజ, రక్షాబంధనం, చండీ హోమం, పూర్ణాహుతి, జలాభిషేకం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉపకరణాలు పొందాలి

**పాలకవీడు, నవంబర్ 19 (ప్రభాతవార్త)**

18 సంవత్సరాలలోపు దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, వీల్ చైర్స్, నిర్ధారణ, ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ మీసాల ఉపేందర్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సమగ్ర శిక్ష, అలింకో వారి సహకారంతో ఈ నెల 21న జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల బాలుర ఉన్నత పాఠశాలలో ఉపకరణాల నిర్ధారణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని, అవసరమైన, అర్హులైన దివ్యాంగులు వైకల్యం కనిపించేలా రెండు పాస్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్, ఆహార భద్రత కార్డు, సదరం సర్టిఫికెట్ లేని వారు వైద్యాధికారిచే జారీ చేసిన ధృవీకరణ పత్రంతో శిబిరానికి హాజరై వారికి కావాల్సిన ఉపకరణాలు పొందాలన్నారు.

# ఫుట్‌బాల్ పోటీల్లో జోనా కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



*నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీనందు నిర్వహిస్తున్న యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ మీట్ టోర్నమెంట్ నందు ఫుట్‌బాల్ ఆటలో కట్టంగూర్ మండలం అయిటిపాముల జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఖిజోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌ఖి విద్యార్థినీల టీమ్ ఫైనల్ పోటీలో డిఫెన్స్ కాలేజ్, భువనగిరి కాలేజ్‌తో నిర్వహించిన ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందారు. అదేవిధంగా మెన్స్ టీమ్ ఫైనల్ ఆటలో శ్రీకృష్ణ కాలేజ్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీమ్ మీద ఖిజోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌ఖి మెన్స్ టీమ్ విద్యార్థులు గెలుపొందారు. ఈసందర్భంగా కళాశాల యజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. యూనివర్సిటీ స్థాయిలో జిల్లాలోని అన్ని కళాశాలలు పాల్గొన్నప్పటికీ జోనా కళాశాల విద్యార్థులు ఫైనల్ గేమ్ నందు గెలు పొందడం చాలా సంతోషకరమని కళాశాల యాజమాన్యం తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆటలందు మా కళాశాల విద్యార్థులు పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కళాశాల తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్, డైరెక్టర్లు ప్రిన్సిపాల్ హసన్ జానీ, లెక్చరర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

*భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :*

పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో చెన్న మహేష్ గురుస్వామి ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, నైవేద్యం, సమర్పించారు. అలాగే భజనా కార్యక్రమాల ద్వారా దేవాలయ పరిసర ప్రాంతాలు మారుయోగాయి. అలాగే స్వామివారికి కల్య పూజ ద్వారా పదునెట్టాంబడి కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సా ్వములు చేసిన పేటతులి కార్యక్రమంతో ఆలయ పరిసర ప్రాంతాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమం మోహన్ గురుస్వామి ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా గురుస్వాములు విశ్వరూప గురుస్వామి, ప్రకాష్ గురుస్వామి, దిడ్డి సత్యం గురుస్వామి, ఆలయ కమిటి చైర్మన్ బెదిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్యాంగట్టాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవి, రావుల శ్రీధర్, మంచుకొండ నవీన్, సుధాకర్ గౌడ్, పల్లె నరేష్, నగేష్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, పట్టణ అద్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కైరంకొండ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా రన్ ప్రారంబించిన ఎంపిపి

*అడ్డగూడూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :*

అడ్డగూడూర్ మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ రన్‌ను ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతిలు ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని స్వచ్ఛతను పాటించి పరిసరాల పరిశుభ్రత, పర్యవరాణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు స్వచ్ఛా రన్ నిర్వహించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలని, చెత్త నిల్వ చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కృష్ణ, ఎంపిడిఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి నరేష్ కుమార్, సర్పంచ్ బాలెంల త్రివేణి, పాఠశాల ప్రధానోపాద్యాయురాలు రహీమున్నీస, తెరాస మండల నాయకులు శ్రీరాముల అయోధ్య, బాలెంల పరుశరాములు, బాలెంల మహేందర్, నరేష్, నరేందర్, నవీన్, ఉమేష్, ఆశ వర్కర్లు, మహిళా సంఘ నాయకురాళ్లు పాల్గొన్నారు.



# లక్ష్మి నరసింహ శతకం పుస్తకావిష్కరణ

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త :*

జాతీయ తెలుగు సాహితీపీఠం ఆద్వర్యంలో పోచంపల్లికి చెందిన వడ్డెపల్లి రాజేశ్వర్ రచించిన లక్ష్మి నర్సింహ శతకం పుస్తకావిష్కరణ శనివారం పురపాలక కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి నలవోలు నర్సింహరెడ్డి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు బాషకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. తెలుగు బాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. తెలుగు పద్యాల ద్వారా మంచి నడవడిక అలవడుతుందని, తెలుగు బాషకు సొంత పద్య రీతిని కాపాడుకోవాలన్నారు. చేనేత కార్మికుడైన వడ్డెపల్లి రాజేశ్వర్ కులవృత్తితో పాటు పద్య రచనలు చేసి మంచి శతకాలు అందించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిరాల స్వామి, పాండాల మహేష్, కసిరెడ్డి పురుశోత్తంరెడ్డి, చిత్ర, పాండురంగ శాస్త్రీ, తాళ్ల రాజేశ్వర్, బోగ దయానంద్ అభినందనలు తెలిపారు. అనంతరం త్రివేణి సాహితిసంఘం, పురోహితసంఘం, పాండురంగ స్వామి భజన మండలి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గుంటి దయానంద్, గజ్జల రామకృష్ణ, బింగి సత్యనారాయణ, కైరంకొండ బాలరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంధిరాగాంధి జయంతి

*భువనగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :*

మాజి ప్రధాని ఉక్కు మహిళా శ్రీమతి ఇంధిరాగాంధి జయంతి పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఇంధిరాగాంధి దేశానికి చేసిన సేవలు దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేనిదని, గరిబీ హటావో నినాదంతో పేదలకు ఇండ్లు నిరి ్మంచి బ్యాంకులను జాతీయికరణ అలీన దేశాలయ అధ్యక్షురాలిగా పేదలకు భూ పంపిణి కార్యక్రమం, వ్యవసాయ రంగానికి ప్రత్యేక అభివృద్ధి చేసే దిశగా పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, ఎండి. మజార్, అంగడి నాగరాజు, బెండె శ్రీకాంత్, ఎండి. సలావుద్దిన్, వడిచర్ల కృష్ణాయాదవ్, కైరంకొండ వెంకటేశ్, తాడూరి నర్సింహ, దర్మరాజు, డాకూరి ప్రకాష్, జిట్ట మల్లారెడ్డి, పోకల యాదగిరి, ఎండి. రఫియుద్దిన్ గోరి, చిక్కుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దగ్ధం

*వలిగొండ, నవంబర్ 19 ప్రభాతవార్త :*



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను శనివారం బిజెపి మండల శాఖ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని ఖండిస్తూ దాడికి ప్రోత ్సహించిన కల్వకుంట ్ల కవితకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుదాకర్, నకెరకంటి మొగులయ్య, బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాజకొండ కృష్ణ, సీలోజు శ్రీరాములు, బందారపు రాములు, మైసోల ్ల మత్స్యగిరి, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



*మోటకొండూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :*

ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ పరిమలాదేవి, ఎంపిడిఓ వీరస్వామిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మడుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా బహిరంగ మలమూత్ర విసర్జణను నివారిద్దామని, మండల కేంద్రంతో పాటు మండలంలోని కాటెపల్లి, చాడ, ముత్తిరెడ్గిగూడెం, నాంచారిపేట, వివిద గ్రామాల్లో సంపూర్ణ స్వచ్ఛత రన్ కోసం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల సర్పంచ్‌లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంధిరాగాంధి జయంతి

*మోత్కూర్, నవంబర్ 19 ప్రభాతవార్త :*

భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇంధిరాగాంధి జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో చిన్నారులకు శనివారం పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ మాట్లాడుతూ గరీబ్ హటావో నినాదంతో దేశంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండి బరోసా ఇచ్చిన తొలి మహిళా ప్రధాని ఇంధిరా గాంధి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు బోనగిరి సతీష్, శేఖరాచారి, పసునూరి రమేష్, అశోక్, ఉపెందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శివాజీనగర్‌కు చెందిన 9వ వార్డు ఇంఛార్జ్, టిఆర్ఎస్ నాయకులు అతని అనుచరులు కరుణాకర్, పరుశురాములు, తేజ, మురళి మరికొంత మంది శనివారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, నాగయ్య, సర్పంచ్ మాళోతు మోతీలాల్, కాంగ్రెస్ నాయకులు పాండునాయక్, గజ్జల కోటేశ్వరరావు, సైదా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 19 ప్రభాతవార*

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)లు అన్నారు. శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలవేసినివాళులర్పించారు. అనంతరం బిఎల్అర్ మాట్లాడుతూ భారతదేశానికి ఎనలేని సేవలు చేసి ఉక్కు మహిళగా పేరొందిన భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకొని నాలుగు పర్యాయాలుమడిమతిప్పని మహిళగా పేరుపొందిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, క్రికెటర్ జాని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లాప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, పోలగాని వెంకటేష్‌గౌడ్, కోడిరెక్క ఇంద్రకుమార్, సలీం, మస్తాన్, గోవర్ధనాచారి, యూసుఫ్, ఫర్వేజ్‌ఖాన్, చాంద్‌పాషా, ఇమ్రాన్, ఎన్‌డి పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐఅధ్వర్యంలోవ్యాసరచన పోటీలు:

మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఇందిరాగాంధీ 105వ జయంతి పురస్కరించుకొని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అరీఫ్, రాష్ట్ర



ఉపాధ్యక్షుడుహరిప్రసాద్‌లఅధ్వర్యంలోపట్టణంలోనివివిధడిగ్రీ కళాశాలలో ఇందిరాగాంధీపైవ్యాసరచనపోటీలునిర్వహించారు. అనంతరంగెలుపొందినవిద్యార్థులకుబహుమతులు అందజేశారు.

త్రిపురారం: మొదటి మహిళా ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జానయ్య, కో-అప్షన్ సభ్యులు ఎస్‌కె హుసేన్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, అనుముల వెంకట్‌రెడ్డి, చిలుములశ్రీను, నగిరిశ్రీనివాస్, పోలగానిసైదులుగౌడ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఝూన్సీలక్ష్మిబాయిని అదర్శంగా తీసుకోవాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త*

3ప్రతి మహిళ వీరవనిత ఝూన్సీలక్ష్మిబాయిని అదర్శంగా తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. అకిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబివిపి) మిర్యాలగూడ శాఖ అధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీగౌతమి కళాశాలలో శ్రీశక్తి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి హాజరై మాట్లాడుతూ వీరవనిత ఝూన్సీలక్ష్మిబాయి స్ఫూర్తితో సమాజాభివృద్ధికి పాటుపడడంతో పాటు అమెని అదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. అనంతరం ఝూన్సీలక్ష్మిబాయి జయంతి




సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నల్లగొండ విభాగ ఇంచార్జ్ గంజి సుధాకర్, బిఎంఎస్ మిర్యాలగూడ కన్వీనర్ అశోక్‌రెడ్డి, పట్టణ సెక్రటరీ రోమన్, చందు, ఉపేందర్, దత్తు, వంశీ, కిరణ్, ఉదయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతమే లక్ష్యం

### టిఆర్ఎస్ అప్రజాస్వామికంగా దాడలు చేస్తే సహించేది లేదు

### -జిల్లా బిజెపి అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త*

గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బూత్‌స్థాయి నుంచే పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, ప్రభారి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావులు అన్నారు. శనివారం మిర్యాలగూడ బిజెపి కన్వీనర్ భాణావత్ రంతన్‌సింగ్‌నాయక్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలు పూర్తిగా తీర్మాణం చేసినట్లు చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఅర్ఎస్ పార్టీకి బిజెపి గట్టి పోటి ఇచ్చిందని, యువత బిజెపి వైపు చూస్తుందన్నారు. అదే విధంగా ఎంపి అరవింద్ ఇంటిపై టిఅర్ఎస్ దాడిని ఖండిస్తూ ఇక్కడి నందిపాడ్ చౌరస్తా వద్ద కెసిఅర్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టిఅర్ఎస్



అప్రజాస్వామికంగా దాడలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, పురుషోత్తంరెడ్డి, సత్యప్రసాద్, బంటు సైదులు, చలమల్ల సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి, బంటు గిరి, వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు పులి విద్యాసాగర్, జానకిరామ్‌రెడ్డి, బండారు ప్రసాద్, తుమ్మల హన్మంతరెడ్డి, చిర్ర సాంబమూర్తి, ఏడుకొండల్, నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, భరత్, వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛతారన్

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడ రూరల్,నవంబర్ 19 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో శనివారం అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా గ్రామంలో స్వచ్ఛతారన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మూత్ర, మలవిసర్జన రహిత దేశంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతారన్ కార్యక్రమాని నిర్వహించాలని, మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతారన్ అవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు, వివిధ ప్రభుత్వరంగ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుజాత, ఉపసర్పంచ్ అచ్యుతరామయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గజ్జెల అనిత, యువకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన స్వచ్ఛతారన్ కార్యక్రమానికి వివిధశాఖల ప్రభుత్వరంగ ఉద్యోగులు, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి స్వచ్ఛతారన్‌ను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దూపాటి బిక్షంరాజు మాట్లాడుతూ స్వచ్ఛతారంగాల కార్యక్రమాన్ని ప్రజలభాగస్వామ్యంతో అందరు స్వచ్ఛందంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సామూహిక ఉద్యమంగా చేపట్టి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

*నల్లగొండ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శనివారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాత విద్యుత్ స్తంభాల ఏర్పాటు, డ్రైనేజి నిర్మాణ పనులతో పాటు కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులను శనివానం మున్సిపల్ కమీషనర్ కె.వి రమణాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువు ప్రకారం పనులు పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, అలసత్వం వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్‌కుమార్, నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గులాం ముర్తుజా, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ముదిరాజ్ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

*మునుగోడు, నవంబర్ 19 ప్రభాతవార్త*

నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా మహాసభ అధ్యక్షులు వెలుగు రవి, యువజన విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొల్లా వెంకట్ ముదిరాజ్ కలిసి తెలంగాణ ముదిరాజ్ మహాసభ వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనం యాదయ్య, సూర శంకర్, వనం లింగయ్య, జెట్టి గణేష్, కొంక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించండి..మద్దతు ధర పొందండి

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త*



రైతులు మధ్య దళారులను నష్టపోకుండా ప్రభుత్వం వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో మిర్యాలగూడ, అలగడప పిఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీధర్‌బాబు, మండల టిఅర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండల్, చింతల వెంకటయ్య, సిఇఒలు మచ్చ లచ్చయ్య, ఎం.యాదగిరి, అసిస్టెంటర్ రిజిస్ట్రార్ ఎం.రాంబాబు, వైస్‌చైర్మన్ పత్తిపాటి వెంకటేశ్వర్లు(విటి), మండల వ్యవసాయాధికారి కళ్యాణ్‌చక్రవర్తి, ఎఇఒ స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్పస్వామి దేవాలయస్థలంలో శనివారం అయ్యప్పస్వామి మండల మహాపడి పూజను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో, అయ్యప్ప ప్రార్ధనలతో పరిసర ప్రాంతం మార్మోగింది. వేద పండితులు మోదుగు శ్రీనివాసాచారి, గురు స్వాములు చిట్యాల శ్రీను, అయిల శ్రీను, చిన్నపల్లి శ్రీను, కాసోజు సైదయ్యల ఆధ్వర్యంలో అరటి ఆకులతో 18 మెట్లు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించిన వేదికపై ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కోదాడకు చెందిన భజన బృందం ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు అలరించాయి. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, నాగండ్ల శ్రీధర్, మానుకొండ మాధవరెడ్డి, పాల్వాయి రమేష్, యారవ సురేష్, గజ్జెల లక్ష్మణ్, కిశోర్, మోహన్‌రెడ్డి, రమేష్‌బాబు, శ్రీను, ఆకారం వెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, యామిని వీరయ్య, రాంబాబు, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.





**ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తా.. ఎంపి ఉత్తమ్**

నేరేడుచర్లలో నిర్మించనున్న అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని నల్లగొండపార్లమెంట్ సభ్యులు, కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్లలో అయ్యప్ప మండల మహాపూజలో పాల్గొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న సందర్భంగా మాటాడుతూ తాను అయ్యప్ప భక్తుడినని మహాపడి పూజలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, జితేందర్‌రెడ్డి, నాగయ్య, సర్పంచ్ మాళోతు మోతీలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు నాయక్, గజ్జెల కోటేశ్వరరావు, తాళ్ల సురేష్‌రెడ్డి, వీరమాచినేని కృష్ణయ్య, ఇనపాల పిచ్చిరెడ్డి, ఆర్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**ఓజో ఫౌండేషన్ చైర్మన్ రఘు ప్రత్యేక పూజలు..**

నేరేడుచర్లలో శనివారం అయ్యప్ప మహాపడి పూజలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు అయ్యప్ప భక్తులు స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ టాయ్‌లెట్ డే

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త



అంతర్జాతీయ టాయ్‌లెట్ డే సందర్భంగా తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని మున్సిపల్ సిబ్బంది సోమేష్‌ను శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ మున్సిపాల్టీ సిబ్బంది పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్. నీర్మాల ఎల్లమ్మ, వీరు, యాదమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ నివాసంపై దాడి అప్రజాస్వామికం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

ఎంపి ధర్మపురి అరవింద్ నివాసంపై టిఆర్ఎస్ పార్టీ దాడులు చేయడం అప్రజాస్వామికమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్‌లు అన్నారు. శనివారం నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అధికారం అడ్డు పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ దాడులు చేయిస్తుందన్నారు. దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు అక్కడే ఉన్నా చూస్తూ ఉండిపోయారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం అమానుషమన్నారు. బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉరిమళ్ల రామ్మూర్తి, పల్లెపంగ వీరబాబు, కొణతం నాగిరెడ్డి, రాజేష్‌రెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, ఉప్పెల్లి ప్రవీణ్, బాలునాయక్, శ్రీనివాసరెడ్డి, వీరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

నకిరేకల్, నవంబర్ 19 ప్రభాతవార్త

నకిరేకల్ మండలకేంద్రంలోని ఎన్ఆర్ భవనంలో తెలంగాణ రైతు సంఘం మహాసభల పోస్టల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ ఈనెల 27,28,29తేదీల్లో నల్గొండలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం మహాసభలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ ప్రకారము రైతులు పండించిన పంటలకు మద్దతుధర గ్యారెంటీ చట్టం చేయాలని, ఆహార ఉత్పత్తుల పాల ఉత్పత్తులపై ఐదు శాతం జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయడం కోసం రైతులు వీరోచిత పోరాటాలు చేసినారని వారిని కొనియాడారు. కేంద్రం నల్ల చట్టాలను పీఎం ప్రణామం పేరుతో దొడ్డిదారిన అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని, అందుకోసమే పీఎం ప్రాణం పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



రైతు సంఘం జిల్లా కమిటీసభ్యులు వెంకటయ్య, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్‌గౌడ్, కొప్పులఅంజయ్య రైతు సంఘం నాయకులు బచ్చుపల్లి లక్ష్మణరావు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సబ్యులు వంటేపాక కృష్ణ, గంధమల్ల బాలస్వామి, ప్రవీణ్, గిరిజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

కట్టంగూర్, నవంబర్ 19 ప్రభాతవార్త

మండలకేంద్రమైన కట్టంగూర్‌లో జాతీయ మరుగుదొడ్ల స్వచ్ఛవారోత్సవాల సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంపిడిఓ పోరెండ్ల సునీతలు జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జాతీయ మరుగుదొడ్ల స్వచ్ఛ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ పరిశుభ్రంగా పరిసరాలను శుభ్రంగా వుండే విధంగా చూడాలన్నారు. గ్రామంలో పరిశుభ్రత



పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ ఆథర్ ఫర్వేజ్, కార్యాలయ సూపరింటెండెంట్ చలపతి, గ్రామ సర్పంచి చెనగోని సతీష్, ఎపిఓ చౌగోని వినోద, ఎపిఎం కడియం రాంమోహన్,ఆశావర్కర్లు, ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరిక

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో పానుగంటి శ్రీనివాస్, కందుకూరి పరుశురాములు, కందుకూరి ప్రవీణ్, లక్ష్మి, వెంకటమ్మ, వీరిని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు.

## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డైరెక్టర్ సరోజిని దేవి

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం గ్రామంలో గల మోడల్ స్కూల్‌ను తెలంగాణ మోడల్ స్కూల్ డైరెక్టర్ సరోజినీదేవి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, ఉపాధ్యాయులు జానయ్య, సంజీవకుమార్, సోముసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందానికి చీరెలు పంపిణీ చేసిన చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శ్రీవెంకట గణేష్ కోలాట సభ్యులకు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్‌వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి శనివారం చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ కోలాటం సాంప్రదాయక ఆట అని, గ్రామ దేవతలైన ఊరడమ్మ, మైసమ్మ, గంగాదేవి, కట్ట మైసమ్మ, లింగమ్మ, పోలేరమ్మ, ధనుకొండ గంగమ్మ తదితర గ్రామ దేవతలు ఆడే కోలాటాన్ని పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రదర్శించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కోలాటం మాస్టర్లు గుంగుల లింగయ్య, రామకృష్ణ, నాగమ్మ, రేణుక, రమాదేవి, ఎల్లమ్మ , భవాని, ఉమ, రాధిక, జ్వాల, విమల, అరుణ, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక వ్రతాలు

తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. భక్తులు సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి రఘువరన్, భక్తులు, శామిశెట్టి శ్యామ్ దంపతులు, చిన్నగాని శ్రీహరి దంపతులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన కుటుంబానికి ఆర్థిక సహాయం

*చింతపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*

మర్రిగూడ మండలపరిధిలోని అజలాపురం గ్రామానికి చెందిన బొడ్డు ఆంజనేయులు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆ నిరుపేద కుటుంబానికి రూ.10 వేలను వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పగడాల ముత్తు మాట్లాడుతూ చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడ, మాడ్గుల మండలాల్లోనే కాకుండా రంగారెడ్డి జిల్లాలోని మంచ్యాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల్లో కూడా ఆర్థికంగా అనారోగ్యానికి గురవుతున్న నిరుపేదలకు తాను అండగా ఉన్నానంటూ ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అజలాపురం గ్రామ సర్పంచ్ దండేకర్ అనసూయ అంజయ్య, మొగిలి రాములు, వైస్ చైర్మన్ మాడ్గుల శిరీష, ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, పాపయ్య, లక్ష్మణ్, మల్లికార్జున్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



*మఠంపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*

మండలంలోని రఘునాథపాలెంలో శనివారం షేక్ సైదా జాన్‌బిల కుమార్తె వివాహ కార్య క్రమానికి హుజూర్‌నగర్‌ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై వధూవరులు కూల్సాంబి, జాన్‌బిలను ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, టి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*చింతలపాలెం నవంబర్ 19 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పరిశుభ్రతకై కృషి చేసి స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని మేళ్ళచెరువు పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ సిహెచ్.రాజ్‌కుమార్



అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛ భారత్ సంబంధించిన ప్రతిజ్ఞ నిర్వహించారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటిలో వాడిన తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయితీకి అందించి పరిశుభ్రతలో భాగస్వామ్యంలో కావాలన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా ఏర్పాటు చేసుకుందామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి , ఏఎన్ఎం విజయకుమారి, కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే శానంపూడికి పూర్ణ కుంభ స్వాగతం

*మేళ్ళచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త*



స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక శనివారం హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వదించి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థికసహాయం అందజేస్తున్న చైర్మన్ బి.రవికుమార్

*చింతపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన ఒక నిరుపేద విద్యార్థి ముదిగొండ రామదాస్ ఇటీవల నీట్ పరీక్ష ఎంబిబిఎస్‌లో ర్యాంక్ సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నిజామాబాద్‌లో సీటు సాధించాడు. తన ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం, ఎంబిబిఎస్ విద్యను అభ్యసించలేని అనే నిరాశతో ఉన్న కుటుంబ విషయాలను తెలుసుకున్న ప్రణవ గ్రూప్ ఛారిటబుల్ చైర్మన్ నెల్వలపల్లి గ్రామానికి చెందిన బూరుగు రవికుమార్ నిరుపేద విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.లక్ష అందిస్తానని హామీ ఇచ్చి నేడు హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని తన కార్యాలయంలో విద్యార్థి ముదిగొండ రామ్‌దాస్‌కు రూ.లక్ష చెక్కును అందించారు. ఎంబిబిఎస్ చదువుపూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ సహకారం అందిస్తున్న చైర్మన్‌కు కుటుంబ సభ్యులు రామదాస్ తల్లి మేరమ్మలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ముమ్ముందు మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణప్రభుత్వం చేపట్టిన హరితహారం మొక్కలకు చింతపల్లి మండలపరిధిలోని అన్ని గ్రామాలకు ట్రీగార్డ్స్‌ను అందజేశామన్నారు. ముమ్ముందు దేవరకొండ నియోజకవర్గంలో మా ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు ముందుకు వస్తుందన్నారు.

## రైతు పోరాట విజయం

*హుజూర్‌నగర్ నవంబర్ 19 ప్రభాతవార్త*

భారతదేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాటం చారిత్రాత్మకమైనదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తమ భూములు పరాయికరణ కాకుండా నిత్యావసర సరుకులు, నిల్వలకు వ్యతిరేకంగా 13 నెలల పోరాటం ఆధునిక చరిత్రలో గొప్ప విజయం. ప్రభుత్వ నిర్బంధాలు తట్టుకొని 500 రైతు సంఘాలు ఐక్యంగా పోరాటం కొనసాగించారు. సాధించిన విజయాలతో పాటు మద్దతు ధర చట్టబద్ధతకై, కరెంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అటవీ సంరక్షణ నియమాలకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.నేడు రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు, గ్రామ పంచాయితీ యూనిట్‌గా తెరవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించుటకై ఐక్యంగా ఉద్యమిద్దామని కొవ్వొత్తుల ప్రదర్శనలో



తెలంగాణలోని అన్ని వామపక్ష రైతు సంఘాలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు, కంబాల శ్రీనివాస్, బుద్ధి బ్రహ్మం, మేకల నాగేశ్వరరావు, మురళి, మామిడి నర్సయ్య, చిన్నం వీరమల్లు, కాకి అజయ్, మీసాల గాంధీ, పూర్ణచందర్‌రావు, ఎల్లావుల రమేష్, హమాలీ సంఘం నాయకుడు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 19 ప్రభాతవార్త*

శ్రీశాలమ్మలీ కంద గోదా సమేత ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఆరాధన, సేవాకాలం, బాలబోగం, యజ్ఞశాల ప్రవేశం, ద్వార తోరణ, ధ్వజ కుంబారాధన, అగ్నిప్రతిష్ట, మూలతంత్ర ఆదివాస హోమములు, నిత్యపూర్ణాహుతి, పవిత్రారోపణం, మంగళశాసనం, గోష్టి, చతుస్థానార్చన, నిత్యహోమం, నిత్యపూర్ణాహుతి, తదుపరి తీర్థ ప్రసాదగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, యజ్ఞాచార్యులు శ్రీమాన్ శ్రీముడుంబ పవన్‌కుమారాచార్యులు, ముడుంబై శ్రీనివాసాచార్యులు, సప్త సోదరకుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, మాజీ ధర్మకర్తలు కాసాని గోపాలం, యరగాని వెంకటేశ్వర్లు, రాగం లింగయ్య, యరగాని పూర్ణ, కొత్త కళావతి, కామిశెట్టి స్వామి, గెల్లి శ్రీనివాస్‌రావు, ఆలయ సిబ్బంది, గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం

*హుజూర్‌నగర్ నవంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని అమరవరం గ్రామంలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం, కో ఆపరేటివ్ బ్యాంక్‌ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డిలు ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు అన్నెం శౌరెడ్డి, సీఈవో పోలెబోయిన సైదులు, డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, పున్నమ్మ, వెంకటేశ్వర్లు, పద్మ, శంభిరెడ్డి, వెంకటేశ్వర్లు, హైదరల్లి, సంతాన్, నాయకులు, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యదేవుని వ్రతాలు

*మేళ్ళచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక శనివారం ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకమలు, ఆకాశ దీపోత్సవములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని గరుడ వాహన సేవ

*మఠంపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామికి గరుడ వాహనసేవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కళ్యాణ కార్యక్రమాన్ని అర్చకులు శాసోక్తంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం స్వామి వారి గరుడ వాహనసేవ కార్యక్రమాన్ని గ్రామపుర వీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఇవో నవీన్, అర్చకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఓదార్చిన ఎంపి ఉత్తమ్

*మేళ్ళచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పార్లమెంట్ సభ్యులునలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపి ఓదార్చారు. మాజీ ఎంపిపి ఇరిగెల రామకృష్ణారెడ్డి తండ్రి మట్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అన్నెపంగు బాబూరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్‌పై టిఆర్ఎస్ గుండాల దాడికి ఖండన

*డిండి, నవంబర్ 19 ప్రభాతవార్త*

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై నిన్న హైద్రాబాద్‌లో జరిగిన దాడిని దేవరకొండ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈమేరకు ఆయన శనివారం డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపి అయిన ధర్మపురి అరవింద్‌గారి ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడిచేసి, ఇంట్లో ఉన్న దేవుళ్ళ ఫొటోలు ధ్వంసం చేయడం, ఇంట్లో మహిళలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులపై జరుగుతున్న దాడులను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు రాష్ట్రం నుండి తరిమికోడతారని హెచ్చరించారు.

# మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ముందడుగు వేద్దాం: ఎమ్మెల్యే

*మర్రిగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*

ఊకదంపుడు ఉపన్యాసలను దూరం పెట్టి మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే ందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు సంబంధిత అధికారుల సహకారంతో ముందడుగు వేద్దామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి హయాంలో నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామాల అభివృద్ధి హీనంగా మారిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఈ ఏడాదిలోగా సత్వర పనులు చేపట్టేందుకు అధికారులు అప్రమత్తతో



వ్యవహరించాలని కోరారు. నూతన గ్రామపంచాయితీల ఏర్పాటు కోసం ప్రభుత్వం తరపున తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల కోసం ప్రభుత్వ భూమిని గ్రామపంచాయితీలకు కేటాయించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. రైతులు వీలుగా నడిచేందుకు రహదారి పనులను ఏర్పాటు చేయడానికి వెడల్పు పనులను కూడా సర్వే చేయించాలని సూచించారు. అదే విధంగా రేషన్ కార్డులలో తుది మెరుగులను సమర్పించేందుకు కూడా లబ్ధిదారులకు సహకరించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోకుండా గ్రామాల్లో సిసి రోడ్లు, మట్టి రోడ్లు నిర్మించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఎపీవోను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన కల్వర్టులకు మరమ్మత్తులు చేపట్టేందుకు నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ఇందులో భాగంగా శివన్నగూడ, అంతంపేట గ్రామాల మధ్యలో ఉన్న కల్వర్టుపై త క్షణమే నివేదికను అందజేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను అక్కడి నుండి తొలగించి మార్చేందుకు వార్డెన్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అధికారకంగా ప్రారంభించాలని అందు కోసం సిబ్బందిని కూడా నియమించడానికి పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలని డాక్టర్ రాజేష్‌ను కోరారు. మండలంలోని అర్హులైన వారికి ఫించన్లు అందజేసేందుకు లబ్దిదారుల నుండి పూర్తి స్థాయిలో ధరఖాస్తులు స్వీకరించాలని ఎంపీవోకు సూచించారు. సర్పంచ్‌ల కోరిక మేరకు మర్రిగూడ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు రోడ్డును విస్తరించాలని, అదే విధంగా కొండూరు వ్యవసాయ బావికి రక్షణ గోడను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పూరి గుడిసెల్లో ఉన్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. చంపినోడే శవానికి దండ వేసిన చందంగా యాదవులకు గొర్రెలు పంపిణీ చేయడంలో మాజీ ఎమె ్మల్యే రాజగోపాల్‌రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోవాలన్నారు. నత్తనడకన సాగుతున్న చర్లగూడ ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తి చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 154 మంది లబ్దిదారులకు స్థానిక విజయగార్డెన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ



సభలో చెక్కులను అందజేశారు. అనంతరం ఆయా శాఖల సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు, నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అధికారులు గ్రామాల్లోని సర్పంచ్‌లు, సభ్యులతో మమేకమై ప్రజలకు జవాబుదారీగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ ఏడాదిలోగా నియోజకవర్గ స్థాయిలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్, ఎంపిటిసిలు సిలివేరు విష్ణు, ఊరిపక్క సరిత నగేష్. బంతిలాల్, రాజమణి, సర్పంచ్‌లు నల్ల యాదయ్యగౌడ్, మాడెం శాంతమ్మ, పాక నగేష్, మాదోగని శేఖర్, కల్లు స్వాతి, కుంభం నర్స మ్మ, నూన్సా వత్ సక్కుబాయి, జంగయ్య, చైర్మన్లు బాలం నర్సి ంహా, పందుల యాదయ్య, ఎంపిడివో వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ యాకోబు, ఏవో స్పందన, ట్రాన్స్‌కో ఏఈ రాజేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బి ఎఈ అనిత, హార్టికల్చర్ అధికారి శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు సేవ చేయడం భారంగా భావించొద్దు

*నల్లగొండ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త*

పట్టణంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవ నిర్మాణ సంస్థ వారి సమక్షంలో దివ్యాంగ విద్యార్థుల ఉచిత ఉపకరణ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష, విద్యాశాఖ తరపున కేంద్ర ప్రభుత్వ సహకారంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా పాఠశాలకు పిల్లలు హాజరయ్యేలా చూడాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు సేవ చేయడాన్ని తల్లిదండ్రులు భారంగా భావించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగూరి వీరయ్య, రవికుమార్, శ్వేత, ఇక్బేర్, బోయ శ్రీనివాస్, వరదాచార్యులు, శివరామకృష్ణ, లిఖిత, చల్లోజు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దీపిక, సుజాత, వెంకన్న పాల్గొన్నారు. ఈ క్యాంపులో సుమారు 600 మంది దివ్యాంగ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఆర్టీసి వారు 100 మందికి బస్‌పాస్‌లు అందించారు.

## పౌష్టికాహారం పంపిణీ

*నల్లగొండ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త*



గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించి ఫిజికల్ పరీక్షలకు శిక్షణ పొందుతున్న సుమారు 1500 మంది అభ్యర్థులకు శనివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అయితగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, దుబ్బా అశోక్, సుందర్, నూనె రవీందర్, మైనార్టీ నాయకులు హన్ను, రిటైర్డ్ వార్డెన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాదూరి ఇంద్రసేనారెడ్డి, పిఎ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కోట మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

*నిడమనూరు, నవంబర్ 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఇండ్ల కోటయ్యగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్స వాలు ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్. ఆంజనేయులు, ఈవో ఎస్. నవీన్‌లు తెలిపారు. 20న ఉదయం సుప్రభాత సేవ, ప్రాత:కాల పూజ, సర్వదర్శనం, గణపతి పూజ, పంచగవ్యం, మండపారాధనలు, చండీ పారాయణం, మూలమంత్ర హోమములు, చండీహోమం, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, అలంకరణ, మహా నివేదన, నీరాజనం, 21న ప్రాత:కాల విశేష బలిహరణ, కుంభం, నైవేద్యం సమర్పణ, సర్వ దర్శనం, 22న అమ్మవారికి బోనాలు, దీపోత ్సవం, ఉత్స వ సమాప్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్స వాలను జయప్రదం చేయాలన్నారు.

## ఆధ్యాత్మిక సేవా పురస్కారం

*నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

పద్దెనిమిదవ పడి పూర్తి చేసి జ్యోతి దర్శనానికి వెళుతున్న అయ్యప్ప భక్తులు గురుస్వాములకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ నల్లగొండ వారు ఆధ్యాత్మిక సేవా పురస్కారాన్ని అందించడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నందున పద్దెనిమి వ పడి పూర్తి చేసిన అయ్యప్ప భక్తులు తెల్లకాగితం పై పూర్తి వివరాలు వ్రాసి వాట్సాప్ నెం 9848558588, 9440044011 నంబర్లకు ఈ నెల 27 లోపు వాట్సాప్ చేయాలని ఆ సంస్థ అధ్యక్షులు బజ్జూరు యాదయ్య, ప్రధాన కార్యదర్శి పోందోట సోము ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక పురస్కారాలను డిసెంబర్ 11న నల్లగొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనం నందు ప్రధానం చేస్తారని వివరించారు. పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను అర్హులు అందరూ గడువులోగా పంపాలని కోరారు.

## సంపూర్ణ స్వచ్ఛతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

*నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

సంపూర్ణ స్వచ్ఛతతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎండిఓ యాదగిరి, ఎంపిఓ సుభానుద్దిన్‌లు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్స వం సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించి స్వచ్ఛతారన్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛమైన మరుగుదొడ్డిని ఉపయోగించి ఆరు బయట మల విసర్జనకు స్వస్తి పలికి సంపూ ఆరోగ్యవంతులుగా కావాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవిత దిష్టిబొమ్మ దగ్ధం

*కేతేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాల



దాడిని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు రాచకొండ గోపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మాజీ మండల అధ్యక్షుడు తాడోజు నర్సి ంహచారి, చెరుకు రోశయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి, దళిత మోర్చా అధ్యక్షులు బొజ్జ సుధాకర్, మండల నాయకులు శంకరాచారి, ఉపేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలులో స్వచ్ఛతా రన్

*కేతేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

ప్రపంచ మరుగుదొడ్డి దినోత్స వం సందర్భంగా మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో స్వచ్ఛతా రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, జడ్పీటీసి బొప్పని స్వర్ణలతలు మాట్లాడుతూ సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. గ్రామ సర్పంచ్, పిఆర్ ఏఈ, పంచాయితీ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా మన ఊరు - మన బడి పనులు పరిశీలించినట్లు ఎంపీడీవో తెలిపారు.

